

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

నిజామాబాద్
కామారెడ్డి

గురువారం 26 జూన్ 2025 6 పేజీలు




# అత్యవసర సేవలకు డయల్ 112

EMERGENCY RESPONSE SUPPORT SYSTEM
POLICE | AMBULANCE | FIRE | WOMEN & CHILD PROTECTION | DISASTER MANAGEMENT
TELANGANA POLICE
Dial-112
Anytime...Anywhere...At Your Service
GOVERNMENT OF TELANGANA




- అన్ని సేవలకు ఇకపై 112కు కాల్
- ప్రజల భద్రతను పటిష్టం చేయడంలో భాగంగా చర్యలు
- ప్రజలకు అవగాహన కల్పించేందుకు విస్తృత ప్రచారం

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

తెలంగాణ రాష్ట్రంలో ప్రజల భద్రతను పటిష్టం చేయడంలో భాగంగా అన్ని అత్యవసర సేవల కోసం ఒకే నంబర్‌గా 'డయల్ 112' రాష్ట్ర ప్రభుత్వం అందుబాటులోకి తీసుకవచ్చింది. తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా అత్యవసర నంబర్ 112ను అమలులోకి తెచ్చింది. ఇది వరకు ఉన్న పోలీస్ 100, ఫైర్ 101, మెడికల్ 108, చైల్డ్ 1098 వంటి అన్ని సేవలకు ఇకపై 112కు కాల్ చేయవచ్చు. జీపీఎస్ ద్వారా ప్రదేశాన్ని గుర్తించి.. అధికారులు త్వరగా సంఘటన స్థలానికి చేరుకుంటారు. ఇకపై.. ఎలాంటి అత్యవసర పరిస్థితి తలెత్తినా.. ప్రజలు కేవలం 112కు ఫోన్ చేస్తే సరిపోతుంది. ఈ వ్యవస్థ ప్రజలకు సహాయాన్ని చేరువ చేయడమే కాకుండా.. అత్యవసర సమయాల్లో వేగవంతమైన స్పందనను అందిస్తుంది.

2లో

## ప్రణాళికాబద్ధంగా ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాల అమలు

- కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి
- భీంగల్ మున్సిపల్ పరిధిలో కార్యక్రమాల అమలుపై సమీక్ష
- లక్ష్యాల సాధనకు కృషి చేయాలని అధికారులకు దిశా నిర్దేశం
- ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు, బ్లాక్ ప్లాంటేషన్ పరిశీలన

**సూర్య భీంగల్**

వివిధ వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల అమలుకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి సూచించారు. బుధవారం ఆయన భీంగల్ మున్సిపాలిటీని సందర్శించారు. పట్టణంలో అమలవుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు, వన మహోత్సవం, సీజనల్ వ్యాధుల నియంత్రణ కోసం చేపడుతున్న ముందస్తు చర్యలపై అధికారులతో సమీక్ష జరిపారు. ఒక్కో వార్డు వారీగా ఆయా అంశాలలో ప్రగతిని సమీక్షించిన కలెక్టర్, స్పష్టమైన లక్ష్యాలను నిర్దేశించుకుని వాటి సాధన కోసం ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు వేగంగా జరిగేలా చొరవ చూపాలని అన్నారు. లబ్ధిదారుల ఎంపిక, (మిగతా 2లో)



## అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వినియోగానికి వ్యతిరేకంగా ర్యాలీ

- జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

2లో

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



## బోధన్ డివిజన్లో నేరాల నియంత్రణపై పోలీసులు ప్లాన్ అఫ్ యాక్షన్‌తో పని చేయాలి

- సిపి సాయి చైతన్య

**సూర్య బోధన్ రూరల్**

నెలవారి సమీక్ష సమావేశాల్లో భాగంగా బోధన్ డివిజన్ పోలీసు అధికారులతో బుధవారం జిల్లా పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే ఆరు నెలల్లో ప్రతి (మిగతా 2లో)



# అత్యవసర సేవలకు...
# డయల్..112..

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

ఇది రాష్ట్ర భద్రతా వ్యవస్థలో ఒక కీలకమైన మైలురాయిగా నిలుస్తుంది. రెండు నెలల వరకు పాత నంబర్లకు కాల్ చేసినా 112కు అనుసంధానం అవుతుందని పేర్కొన్నారు. పోలీస్ శాఖ ఈ నంబర్‌పై అవగాహన కల్పించనుంది. ఇది కేవలం ఒక ఫోన్ నంబర్ మాత్రమే కాదు, అత్యవసర కాల్స్‌ను ఒకే కమాండ్ కంట్రోల్ రూమ్ నుంచి సమన్వయం చేసే సమగ్ర సాంకేతిక వేదిక. ఈ వ్యవస్థలో GPS (గ్లోబల్ పొజిషనింగ్ సిస్టమ్) ట్రాకింగ్ సామర్థ్యం కీలక పాత్ర పోషిస్తుంది. ఎవరైనా 112కు ఫోన్ చేసిన వెంటనే, వారి ఖచ్చితమైన స్థానాన్ని గుర్తించి.. సమీపంలో అందుబాటులో ఉన్న ఎమర్జెన్సీ రెస్పాన్స్ బృందాలను తక్షణమే సంఘటన స్థలానికి పంపేలా ఈ వ్యవస్థను రూపొందిం చారు. ఇదివరకు ఉన్న డయల్ 100 ద్వారా పట్టణ ప్రాంతాల్లో సగటున 10 నిమిషాల్లో చేరుకుంటుండగా.. 112తో ఈ సమయాన్ని 8 నిమిషాలకు తగ్గించాలని లక్ష్యంగా పెట్టుకు న్నారు. అత్యవసర సమయంలో వివిధ నంబర్‌లను గుర్తుపెట్టుకోవాల్సిన అవసరం ఉండదు. ఏ రకమైన ఆపద వచ్చినా.. ఒకే నంబర్‌కు కాల్ చేయడం ద్వారా పోలీసులు, అగ్నిమాపక దళం, వైద్య సిబ్బంది, ఇతర సంబంధిత అత్యవసర సేవలు అందుబాటులోకి వస్తాయి. ఇది ప్రాణాలను, ఆస్తులను కాపాడ టంలో కీలకమైన సమయాన్ని ఆదా చేస్తుంది. తెలంగాణ పోలీస్ శాఖ ఈ నూతన వ్యవస్థపై ప్రజలకు పూర్తి అవగాహన కల్పించేందుకు విస్తృత ప్రచార కార్యక్రమాలను చేపడుతోంది. సోషల్ మీడియా మాధ్యమాలు, ఇతర ప్రసార సాధనాల ద్వారా Dial 112 ' ప్రాముఖ్యతను, వినియోగాన్ని వివరిస్తారు.

ట్రాఫిక్ కూడళ్ల వద్ద, ప్రజా సమూ హాలు ఉండే ప్రదేశాల్లో పోస్టర్లను, బ్యానర్లను ఏర్పాటు చేయనున్నారు. అంతేకాకుండా.. పోలీసు అధికారులు, కంట్రోల్ రూమ్ సిబ్బందికి ఈ వ్యవస్థపై ప్రత్యేక శిక్షణను అందిస్తున్నారు. తద్వారా వారు నూతన సాంకేతికతను సమర్థ వంతంగా వినియోగించుకోగలరు.. విపత్తు నిర్వహణ, నేర నియంత్రణలో ఇది ఒక బలమైన సాధనంగా నిలుస్తుంది. భవిష్యత్తులో.. ఈ వ్యవస్థను మరింత ఆధునీకరించి, అత్యాధునిక సాంకేతికతలను అనుసంధానించడం ద్వారా ప్రజలకు మరింత మెరుగైన, వేగవంతమైన సేవలను అందించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.

# ప్రణాళికాబద్ధంగా ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాల అమలు

(మొదటి పేజి తరువాయి)

మంజూరీ ప్రక్రియలలో జాప్యానికి తావు లేకుండా చూడాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇల్లు నిర్మించుకునేందుకు అనేక మంది ఆసక్తి చూపుతున్నప్పటికీ, పట్టణ ప్రాంతాల్లో సైతం ఇందిరమ్మ ఇళ్లను అందించాలనే ప్రభుత్వ సంకల్పం మేరకు మున్సిపాలిటీల పరిధిలో కూడా ఇళ్లను మంజూరు చేయడం జరిగిందని అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని, మంజూరీలు తెలుపబడిన వారందరూ ఇందిరమ్మ ఇళ్లు కట్టుకునేలా ప్రోత్సహించాలని, అవసరమైతే ఇందిరమ్మ కమిటీ సభ్యుల సహకారం తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఇల్లు నిర్మించుకునే ఆర్థిక స్థోమత లేని లబ్ధిదారులకు మెప్మా ఆధ్వర్యంలో బ్యాంకు లింకేజీ కింద లక్ష రూపాయల వరకు రుణం అందించేలా చొరవ చూపాలని అన్నారు. తీసుకున్న రుణాన్ని ఇంటి నిర్మాణానికి వెచ్చించేలా నిశిత పర్యవేక్షణ జరపాలని సూచించారు. ఇళ్ల నిర్మాణాలకు ఏమైనా ఇబ్బందులు ఉంటే వాటిని పరిష్కరించుకుంటూ ముందుకెళ్లాలని, నిర్ణీత లక్ష్యానికి అనుగుణంగా పూర్తిస్థాయిలో ఇళ్ల నిర్మాణాలు జరిగేలా కృషి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వ నిబంధనల మేరకు 400 చదరపు అడుగులకు తక్కువ కాకుండా, 600 చదరపు అడుగులకు మించకుండా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు చేపట్టేలా లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని, ప్రభుత్వం తరఫున అందిస్తున్న రూ. 5 లక్షల ఆర్థిక సహాయంతో పాటు ఉచితంగా ఇసుక సరఫరా వంటి తోడ్పాటును అందించాలని సూచించారు. భారీ వర్షాలు కురిస్తే నిర్మాణ పనులకు ఆటంకాలు ఏర్పడే అవకాశం ఉన్నందున, బేస్మెంట్ లెవెల్ వరకు యుద్ధప్రాతిపదికన పనులు పూర్తి చేసేలా చొరవ చూపాలని అన్నారు. ఆయా దశల ఇళ్ల నిర్మాణాలను అనుగుణంగా లబ్ధిదారుల ఖాతాలలో బిల్లులు జమ అయ్యేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. తాను తదుపరి సమీక్ష జరిపే సమయానికి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలలో పూర్తి స్థాయిలో పురోగతి కనిపించేలా అంకిత భావంతో పని చేయాలని అన్నారు. కాగా, పచ్చదనాన్ని పెంపొందిస్తూ, పర్యావరణాన్ని పరిరక్షించేందుకు వీలుగా ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులను వెచ్చిస్తూ చేపడుతున్న మన మహోత్సవం కార్యక్రమం విజయవంతం అయ్యేలా ప్రణాళిక బద్ధంగా కృషి చేయాలని కలెక్టర్ హితవు పలికారు. నర్సరీల్లో మొక్కలు పంపిణీకి సిద్ధంగా ఉంచాలని, వాటిని నాటి పరిరక్షించేలా అనువైన ప్రాంతాలను గుర్తించాలని సూచించారు. మొక్కలు నాటడం ఎంత ముఖ్యమో, వాటిని సంరక్షించే విధంగా పకడ్బందీ చర్యలు చేపట్టడం కూడా అంతే ముఖ్యమని కలెక్టర్ స్పష్టం చేశారు. గత సీజన్ లో నాటిన మొక్కల స్థితిగతులను క్షేత్రస్థాయిలో పరిశీలించాలని సూచించారు. ఎక్కడైనా మొక్కలు చనిపోతే వాటి స్థానంలో కొత్తగా మొక్కలు నాటాలని అన్నారు. మొక్కలను ఆయా కేటగిరీలుగా విభజిస్తూ, పూలు, పండ్ల మొక్కలను నివాస గృహాల కోసం పంపిణీ చేయాలని, మూడు మీటర్ల వరకు ఎత్తు కలిగిన మొక్కలను అవెన్యూ, బ్లాక్ ప్లాంటేషన్ ల కోసం వినియోగించాలని తెలిపారు. నాటిన ప్రతి మొక్క బతికేలా పక్కాగా సంరక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇదిలా ఉండగా, వర్షాకాలంలో వ్యాధులు ప్రబలకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. నివాస ప్రాంతాల నడుమ ఖాళీ ప్రదేశాలలో నిలువ నీరు ఉండకుండా చూడాలని అన్నారు. దోమల వ్యాప్తిని నిరోధించేందుకు మురికి గుంతలలో ఆయిల్ బాల్స్ వేయాలని, మంచినీటితో కూడిన వనరులలో గంబుషియా చేప పిల్లలు వదలాలని సూచించారు. ప్రతి శుక్రవారం అన్ని నివాస ప్రాంతాల్లో, వ్యాపార వాణిజ్య సంస్థలలో విధిగా డ్రై డే పాటించేలా చూడాలన్నారు. ఎక్కడైనా మలేరియా, విష జ్వరాలు వంటి పాజిటివ్ కేసులు నమోదు అయితే, పరిసర ప్రాంతాల్లో దోమల నివారణ మందులు పిచికారీ చేయించాలని, స్థానికుల బ్లడ్ శాంపిల్స్ సేకరించి వ్యాధి నిర్ధారణ పరీక్షలు జరిపించాలని, అవసరమైన వారికి చికిత్సలు అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సమీక్ష అనంతరం కలెక్టర్, భీంగల్ పట్టణంలోని బోయిగల్లి, బాపూజీనగర్ లలో లబ్ధిదారులు చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పరిశీలించారు. వన మహోత్సవంలో భాగంగా గత సంవత్సరం మొక్కలు నాటిన బ్లాక్ ప్లాంటేషన్ ను తనిఖీ చేశారు. తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి, భూభారతి రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులను ఆన్ లైన్లో నమోదు చేస్తున్న తీరును పరిశీలించారు. ఆగస్టు 14వ తేదీ లోపు అన్ని దరఖాస్తులను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట జిల్లా మలేరియా నియంత్రణ విభాగం అధికారి డాక్టర్ తుకారాం రాథోడ్, భీంగల్ మున్సిపల్ కమిషనర్ గోపు గంగాధర్, తహసీల్దార్ షబ్బీర్ తదితరులు ఉన్నారు.

# అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వినియోగానికి వ్యతిరేకంగా ర్యాలీ

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణా జూన్ 26 వ తేదీన జరుపుకోవడం జరుగుతుంది.ఇందులో భాగంగా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ బుధవారం కలెక్టరేట్ లో పోస్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రేపు 26 వ తేదీ ఉదయం 9:30 గంటలకు జిల్లా కేంద్రంలోని csi చర్చ్ నుండి కళాభారతి వరకు ర్యాలీ గా వెళ్లి అక్కడ కార్యక్రమ నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో యువత పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి ప్రమీల మరియు ఎక్సైజ్ సూపరిండెంట్ హనుమంతరావు పాల్గొన్నారు.



# బోధన్ డివిజన్లో నేరాల నియంత్రణపై పోలీసులు ప్లాన్ అఫ్ యాక్షన్ తో పని చేయాలి

(మొదటి పేజి తరువాయి)

ఎస్ హెచ్ ఓ లక్ష్యాన్ని పెట్టుకుని నేరాల నియంత్రణ కోసం పనిచేయాలన్నారు. అదేవిధంగా రోడ్డు ప్రమాదాల నివారణకు బ్లాక్ స్పాట్లను గుర్తించి ప్రమాదాలు జరగకుండా చూడాలని, పెండింగ్లో ఉన్న కేసులను క్షుణ్ణంగా పరిశీలించి త్వరగా దర్యాప్తు పూర్తి చేయాలని, మహిళల భద్రతకు చర్యలు చేపట్టాలని, సైబర్ మోసాల పై ప్రజలకు అవగాహన కల్పించాలని, డయల్ 100 ఫిర్యాదులపై త్వరగా స్పందించాలని, ముమ్మ రంగా పెట్రోలింగ్ నిర్వహిస్తూ దొంగతనాలను నిర్వహించాలని సూచిం చారు. ఈ సమావేశంలో పోలీస్ కమిషనర్ తో పాటు అదనపు పోలీస్ కమిషనర్ ( అడ్మిన్ ) బసవ రెడ్డి, ఎసిపి శ్రీనివాస్, సిఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

# ఇష్టానుసారంగా విధులకు హాజరవుతున్న బీర్కూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది

**సూర్య,బీర్కూర్**



బీర్కూర్ ప్రాథమిక ఆరోగ్య సిబ్బంది ఇష్టానుసారంగా విధులకు హాజరవుతున్నారని పలువురు రోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సరిహద్దులో ఉన్న మహారాష్ట్ర నుండి వెళ్లే వాహనాలు బీర్కూరు మీదుగా వెళుతున్నాయి. గతంలో రోడ్డు ప్రమాదాలు జరగడం చాలా అరుదు. నూతనంగా రహదారి నిర్మించడంతో బీర్కూరు గుండా రాకపోకలు సాగించడముతో విపరీతమైన రద్దీ పెరగడం వలన తరుచు రోడ్డు ప్రమాదాలు సంభవిస్తున్నాయి. ఇది ఇలా ఉంటే ఎంతో బాధ్యతగా పగలు రాత్రి విధులు నిర్వహించాల్సిన వారు వారి ఇష్టానుసారం విధులకు హాజరవుతూ రోగులతో చెలగాటం ఆడుతున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి రావాలంటేనే రోగులు జంకు తున్నారు . ఉదయం 11 గంటలు అయినా సమయానికి ఏ ఒక్క సిబ్బంది లేకపోవడంతో స్థానికంగా ఉన్నటువంటి ప్రైవేటు డాక్టర్ల ను ఆశ్రయిస్తున్నారు. ఇదే అదునుగా భావించి పలువురు డాక్టర్లు రోగుల వద్ద అధిక డబ్బులు దోచుకుంటున్నారు. దయచేసి సమయానికి సిబ్బంది హాజరయ్యే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# అంతర్జాతీయ మాదక ద్రవ్యాల అక్రమ రవాణా అవగాహన వారోత్సవాల సందర్భంగా ర్యాలీ

## - జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



మాదకద్రవ్యాల దుర్వినియోగం అక్రమ రవాణా పై అవగాహన కల్పించేందుకే అంతర్జాతీయ మాలక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం పురస్కరించుకొని ఈనెల 26న ఉదయం 9 గంటల నుండి కామారెడ్డి జిల్లా కేంద్రంలో స్థానిక సిఎస్ఐ గ్రౌండ్ నుంచి కళాభారతి వరకు మత్తు విముక్తి ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ మత్తు పదార్థాలు యువత భవిష్యత్తుకు తీవ్రమైన ముప్పుగా మారుతున్నాయని వాటి దుష్పరిమానాలపై ప్రజల్లో అవగాహన పెంచే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఆయన అన్నారు చిన్న పెద్ద యువతి యువకులు, విద్యార్థిని విద్యార్థులు పెద్దలు అందరూ చురుకుగా పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన తెలిపారు. ఈ ర్యాలీ ద్వారా మత్తు పదార్థాలపై ప్రజల్లో అవగాహన పెరిగి మత్తు వ్యసనానికి వ్యతిరేకంగా గట్టి సంకల్పంతో సమాజాన్ని ముందుకు నడిపే ప్రయత్నం చేయాలని జిల్లా పోలీస్ శాఖ భావిస్తుందన్నారు ఆరోగ్యకరమైన మత్తు రహిత సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని జిల్లా ఎస్పీ కోరారు.

# ఇందిరమ్మ లబ్ధిదారులకు రుణ సహాయం

**సూర్య వేల్పూర్**



వేల్పూర్ మండల కేంద్రంలోని ఇందిరమ్మ లబ్ధిదారులకు స్థానిక మహిళా సంఘాల ద్వారా రుణ సహాయాన్ని అందించినట్లు మండలాభివృద్ధి అధికారి బాల్ కిషన్ తెలిపారు. ఇట్టి రుణాలను కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నర్సారెడ్డి అందజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఐదు లక్షల రూపాయలు అందజేయడంతో పాటు మహిళా సంఘాల ద్వారా రుణాలను అందజేయడం చాలా సంతోషకరమైన విషయమని అన్నారు. ఇట్టి సహాయంతో గృహ నిర్మాణ పనులు వేగవంతం అవుతున్నాయని లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం మాణిక్యం, మహిళా సంఘాల అధ్యక్షులు, సభ్యులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# అతిసార వ్యాధి నియంత్రణపై జిల్లా టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశం

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:**



జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో అతిసార వ్యాధి నియంత్రణపై జిల్లా స్థాయి టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశం ను జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా అడిషనల్ కలెక్టర్ స్థానిక సంస్థలు అంకిత్ అధ్యక్షతన నిర్వహించినట్లు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని డాక్టర్ బి రాజశ్రీ మేడం తెలియజేశారు. ఈ సందర్భంగా డిఎంహెచ్ఓ మాట్లాడుతూ లిస్టాప్ డయేరియా క్యాంపెయిన్ (అతిసార వ్యాధి నిరోధక అవగాహన కార్యక్రమం) ఈనెల 16వ తేదీ నుండి జూలై 31 వ తారీకు వరకు కొనసాగుతుందని,ముఖ్యంగా ఐదు సంవత్సరాలు లోపు పిల్లల్లో అతిసార వల్ల కలిగే మరణాలను తగ్గించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం ఉందన్నారు. లిడయేరియా కి రోకతం ,సఫారీ ఔర్ ఓఆర్ఎస్ సే రకే అప్నా ధ్యాన్అనే అంశం ని ఈ సంవత్సరం 2025 నినాదంగా ఇచ్చిందన్నారు. 2014 సంవత్సరంలో మొదలైన ఐడీసీఎఫ్ అనే కార్యక్రమాన్ని పేరు మార్చి స్టాప్ డయేరియా క్యాంపెయిన్గా గత సంవత్సరం నుండి నిర్వహిస్తున్నారని తెలియజేశారు. ప్రతి ఆరోగ్య కేంద్రంలో ఓ ఆర్ ఎస్ మరియు జింక్ కార్నర్ ను ఏర్పాటు చేయాలని, ఐఇసిని ప్రదర్శిస్తూ ప్రజల్లో విస్తృతమైన అవగాహన కల్పించాలని ఆశలు, ఏఎన్ఎంలు వారి వారి గృహ సందర్శనలో అతిసార వ్యాధి నియంత్రణ కార్యక్రమం పై ప్రతి ఇంటిలో అవగాహన కలిగించాలని కోరారు. ఈ అతిసారకు గురయ్యే చిన్నపిల్లలు ముఖ్యంగా మురికివాడలు, ఇటుక బట్టీలు, ఇళ్ల నిర్మాణాలు చేపట్టే ప్రదేశాలు , కరువు వరదలు సంభవించే ప్రదేశాలు ,వీధి బాలలు, అపరిశుభ్ర వాతావరణంలో తాగునీటి సౌకర్యం లేని పట్టణ మరియు గిరిజన ప్రాంతాల్లో నీ చిన్న పిల్లలు ఈ అతిసార వ్యాధికి గురయ్యే అవకాశం ఎక్కువగా ఉందన్నారు. జిల్లాస్థాయి మరియు పిహెచ్సి స్థాయిలో వైద్యాధికారులు, పర్యవేక్షణ అధికారులు, ఏఎన్ఎంలు, ఆశాలకు ఈ కార్యక్రమం పై శిక్షణ ఇవ్వడం జరిగిందని తెలియజేశారు. ప్రతి గ్రామంలో ఉన్న ఓవర్ హెడ్ ట్యాంకులను బ్లీచింగ్ పౌడర్ ద్వారా క్లోరినేషన్ చేయాలని అన్నారు. అతి సారా వ్యాధిలో కొద్దిపాటి, సాధారణం, మరియు తీవ్రమైన లక్షణాలు ఉంటాయని గుంతలు పడిన కళ్ళు, తగ్గిన మూత్ర విసర్జన, చిన్నపిల్లల్లో తలపై పాంటినెల్ల గుంతగా ఏర్పడడం, పొడి బారిన చర్మం ప్రధానమైన లక్షణాలుగా ఉంటాయన్నారు. ఈ సందర్భంగా లిఅడిషనల్ కలెక్టర్ శ్రీ అంకిత్లి గారు మాట్లాడుతూ జిల్లా టాస్క్ ఫోర్స్ కమిటీలో భాగస్వాములైన వివిధ శాఖల అధిపతులు వారి వారి శాఖలో వైద్యశాఖ సమన్వయంతో అతిసార వ్యాధి నియంత్రణపై పకడ్బందీ చర్యలు చేపట్టాలన్నారు. ప్రతి అంగన్వాడీ కేంద్రంలో చేతుల పరిశుభ్రత మరియు ఓఆర్ఎస్ ద్రావణం తయారు చేసే విధానంపై అంగన్వాడీ కార్యకర్తలకు వివరించాలన్నారు. శుద్ధి చేసిన నీటినే త్రాగాలని ,ప్రతి గ్రామంలోని నీటి ట్యాంకులను క్లోరినేషన్ చేయాలని, క్రమం తప్పకుండా వాటిని శుభ్రపరచాలన్నారు. మీ మీ శాఖల ఆధ్వర్యంలో ప్రజల్లో విస్తృతమైన అవగాహన కలిగిస్తూ అతిసార వ్యాధి నియంత్రణపై ముద్రించిన పోస్టర్లు ప్రదర్శించాల్సిందిగా వివిధ శాఖలకు సూచించారు. ఓ ఆర్ ఎస్ మరియు జింక్ మాత్రలు ప్రతి అంగన్వాడి కేంద్రం మరియు పాఠశాలల్లో అందుబాటులో ఉండేలాగా చూడాలన్నారు. ఈ కార్యక్రమం ను జూలై వరకు నిర్వహిస్తూనే ఈ సీజన్ అక్టోబర్ వరకు సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగిన ఏర్పాట్లు చేయాలన్నారు. పట్టణ ప్రాంతాల్లో ఉండే మురికివాడల్లో ప్రత్యేక శ్రద్ధ పెట్టి అతిసార వ్యాధితో పాటు కిటకజనిత వ్యాధులైన మలేరియా, డెంగ్యూ లాంటి వాటిని అరికట్టే చర్యలు చేపట్టాలన్నారు. ఈ సందర్భంగా స్టాఫ్ డయేరియా క్యాంపెయిన్ పై ముద్రించిన పోస్టర్లను జిల్లా అడిషనల్ కలెక్టర్ చేతుల మీదగా ఆవిష్కరించడం జరిగింది.జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ అశోక్ మాట్లాడుతూ స్టాప్ డయేరియా క్యాంపెయిన్ జిల్లాలో పకడ్బందీగా నిర్వహించటానికి చక్కని ప్రణాళికతో వివిధ శాఖల సమన్వయంతో ముందుకు తీసుకెళ్లి ప్రతి గ్రామంలో అతిసార వ్యాధితో ఏ ఒక్కరూ మరణం చెందకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ సాయ గౌడ్, డీ డబ్ల్యు ఓ రసూల్ బి, ఆర్డబ్ల్యూఎస్ డిప్యూటీ ఈ ఈ ధర్మేందర్, మున్సిపల్ కమిషనర్ ఆర్మూర్ రాజు, పి ఓ లు రాజు, సుప్రియ,సానిటరీ ఇన్స్పెక్టర్ షాదుల్లా, సిడిపిఓ సౌందర్య, డిపిహెచ్ఎన్ఓ స్వామి సులోచన, డిహెచ్ ఈ హెచ్ ఘన్పూర్ వెంకటేశ్వర్లు, రాజా బాబు, సచిన్ ,తరుణ్, వినోద్ ,వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## పాఠశాలలను సందర్శించిన ప్రేమలత అగర్వాల్

**సూర్య ఇందూర్**



సారంగాపూర్ జిల్లా పరిషత్ హై స్కూల్ సంద ర్శించిన ప్రేమలత అగర్వాల్ పిల్లలతో మాట్లా డుతూ బాలసదనం శిశు గృహ లో సౌకర్యాలు, సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. తల్లి దండ్రులు లేరని ఆందోళన చెందకుండా పిల్లలు బాగా చదువుకోవాలని మరియు ఉన్నత స్థాయిలో ఎదగాలని కోరారు. అలాగే, లిశిశు గృహాన్నిలి సందర్శించి, పిల్లలకు అందిస్తున్న సౌకర్యాలు మరియు ప్రభుత్వం నుండి వారికి అవసరమైన మరియు పొందవలసిన సౌకర్యాల గురించి తెలియజేయాలని సూచనలు చేయలనికోరారు ప్రేమ లత అగర్వాల్ లిసారంగాపూర్లోని MPPS మరియు ZPHS పాఠశాల లను సందర్శించి, పిల్లలకు పలు సూచనలు చేయడం జరిగింది అమ్మాయిలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారు ప్రపంచ స్థాయిలో వివిధ రంగాల్లో రాణిస్తున్నారు అని విద్యార్థులకు మాటామంతీ ద్వారా తెలియజేశారు, అలాగే తరగతి గదుల్లో సౌకర్యాల కొరత, పాత భవనాలు, మరుగుదొడ్ల కొరత మరియు సరైన సౌకర్యాల కొరతను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వారివెంట జిల్లా సంక్షేమ అధికారి షేక్ రసూల్ బీ. జిల్లా బాలల రక్షణ అధికారి చైతన్య కుమార్,మండల విద్యాధికారి, స్కూల్ హెడ్ మాస్టర్ శిశు గృహ మేనేజర్, బాలసదనం సూపరింటెండెంట్ వినోద, స్వర్ణలత పాల్గొన్నారు.

## ఫలించిన రైతుల జలాభిషేకం.. కురిసిన వర్షం

**సూర్య- బిక్కనూర్**



వర్షాకాలం ప్రారంభమైన నాటి నుండి వర్షాలు కురవకపోవడంతో దుక్కులు దున్ని విత్తనాలు విత్తిన రైతులకు 20 రోజులుగా వర్షాలు కురవకపోవ డంతో మండలంలోని గుర్జకుంట గ్రామ రైతు లు మండల కేంద్ర శివారు లోని దక్షిణ కాశీగా పిలవబడే శ్రీసిద్ధి రామేశ్వర ఆలయంలో సోమవారం వర్షాలు కురవాలని నియమ నిష్ఠలతో ఆలయంలో శివునికి జలాభిషేకం నిర్వహించారు. దీంతో కనికరించిన సిద్ధిరామేశ్వరుడు బుధవారం మండల ంలోని గుర్జకుంట గ్రామంతో పాటు గ్రామ శివారులో భారీ వర్షం కురిసింది. దీంతో గ్రామ రైతులు ఆశ్చర్యానికి గురై శివునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండలంలో ఎక్కడ కురువని వర్షం గుర్జకుంట ప్రాంతంలోనే కురవడంతో ఇతర గ్రామస్తులు సిద్ధి రామేశ్వర ఆలయంలో వర్షాల కోసం ప్రత్యేక పూజలు నిర్వహించాలని నిర్ణయించుకున్నారు.

## సాంకేతిక లాభాలను ఉపయోగించుకోవాలి

**- రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్**

**సూర్య, ఆర్మూర్ ప్రతినిధి**



విద్యార్థులు సాంకేతిక లాభాలను ఉపయోగించుకొని రానున్న బోర్డు పరీక్షల్లో రాష్ట్ర స్థాయిలో గుర్తింపు తెచ్చుకోవాలని రాష్ట్ర ఉన్నత విద్య మండలి చైర్మన్ బాలకృష్ణ రెడ్డి అన్నారు. ఆర్మూర్ లోని శ్రీ భాషిత పాఠశాలలో కృతిమ మేధస్సు ద్వారా బోధన తరగతులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా పదవ తరగతి విద్యార్థులతో ఆయన ముచ్చటించారు. భవిష్యత్తులో అవసరమయ్యే టెక్నాలజీ ఆర్టిఫిషల్ ఇంటిలిజెన్స్ తరగతులు విద్యార్థులకు అందివ్వడం గొప్ప విషయం అన్నారు. ఇలాంటి పాఠశాలల వల్ల విద్యార్థులకే కాకుండా ఉపాధ్యాయులకు సైతం విద్యా బోధన అభ్యాసన చాలా ఉపయోగపడుతుందన్నారు. ఈ వృత్తిలో రాణించి ఉత్తమ సమాజాన్ని స్థాపించాలని దీనికిగాను ఎప్పుడు కాలానుగుణంగా శిక్షణ మెలకువలు నేర్చుకొని ముందుకు సాగాలన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఫ్లాట్ ఫామ్ ను విద్యార్థులకు అందిస్తున్న శ్రీ భాషిత పాఠశాల యాజమాన్యానికి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ పోలపల్లి సుందర్ మాట్లాడుతూ చిన్ననాటి మిత్రుడైన ప్రొఫెసర్ బాలకృష్ణారెడ్డి మా పాఠశాల కు వచ్చి విద్యార్థులతో మమేకమై ఉపాధ్యాయులకు విద్యార్థులకు అవసరమైన మెలకువలను సూచించడం ఆనందంగా ఉందన్నారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం ఉపాధ్యాయ బృందం ఆయనను ఘనంగా సన్మానించారు.

## అంతంపల్లిలో రెవెన్యూ దరఖాస్తుల పరిశీలన

**సూర్య- బిక్కనూర్**



మండలంలోని అంతంపల్లిలో బుధవారం స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ బాలయ్య ఆధ్వర్యంలో రెవెన్యూ సిబ్బంది ఇటీవల గ్రామంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో రైతులు సమర్పించిన దరఖాస్తులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు సంబంధించిన సమస్యలను భూభారతి ద్వారా పరిష్కరించడం జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు

## మత్తు పదార్థాల రహిత సమాజాన్ని నిర్మించాలి

**ఏఎస్పీ చైతన్య రెడ్డి**

**సూర్య- బిక్కనూర్**




మత్తు పదార్థాల రహిత సమాజాన్ని నిర్మించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఏ ఎస్ పి చైతన్యరెడ్డి సూచించారు. బుధవారం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో డ్రగ్స్ నివారణపై అవగాహన కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని స్థానిక మార్కెట్ కమిటీ కార్యాలయం నుండి విద్యార్థులతో కలిసి స్థానిక పోలీస్ స్టేషన్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సమావేశంలో ఏఎస్పీ చైతన్యరెడ్డి మాట్లాడుతూ డ్రగ్స్ మహమ్మారి వల్ల ఎన్నో కుటుంబాలు వీధిన పడుతున్నాయని, నేటి యువతి యువకులు డ్రగ్స్ విక్రయించడం ఎక్కడైనా కనిపిస్తే స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని, సమాచారం అందించిన వారి పేర్లను గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు. డక్స్ మహమ్మారిని అందరూ కలిసికట్టుగా తరిమి వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, టీపీసీసీ జనరల్ సెక్రెటరీ బద్దం ఇంద్రకరణ్ రెడ్డి, సీఐ సంపత్ కుమార్, ఎస్సైలు ఆంజనేయులు, స్రవంతి, పుష్ప రాజ్, ప్రభాకర్, మండల వైద్యురాలు హేమీమా, మండల విద్యా వనరుల అధికారి రాజా గంగారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాల్యాల సుదర్శన్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీరామ్ వెంకటేష్, ఆరోగ్య సిబ్బంది, మండలంలోని అన్ని పాఠశాలల విద్యార్థులు, పట్టణవాసులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## క్రీడాకారులకు పదివేల రూపాయలతో టీ షర్టు అందించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు

**సూర్య ఏర్గట్ల**



నిజామాబాద్ జిల్లా ఏర్గట్ల మండల కేంద్రంలోని క్రికెట్ క్లబ్ క్రీడాకారులకు కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు శివన్నోళ్ళ శివకుమార్ క్రీడల మీద ఉన్న అభిమానంతో ఏర్గట్ల క్రికెట్ క్రీడాకారులు రాంపూర్ గ్రామంలో జరుగుతున్న క్రికెట్ పోటీలలో ఫైనల్ కు చేరినందున వారికి పదివేల రూపాయలతో 13 టీషర్టు కొనివ్వడం జరిగినదని తెలిపారు. అనంతరం శివకుమార్ మాట్లాడుతూ ఏర్గట్ల గ్రామానికి పేరు తెచ్చే ప్రతి యూత్ ను క్రీడాకారులను ప్రోత్సహించాలని దీనికి ప్రతి ఒక్కరు సహకరించాలని శివకుమార్ అన్నారు. అలాగే ఏర్గట్ల గ్రామంలో ఆటలు ఆడడానికి సరి యైన స్థలము లేనందున స్థలము కొరకు ప్రభుత్వానికి ప్రతిపాదన చేసి స్థలము కొనడానికి నిధులు మంజూరు చేయడానికి తన వంతు కృషి చేస్తానని అన్నారు.అనంతరం టీ షర్ట్స్ అందించిన శివకుమార్ కు ఏర్గట్ల క్రీడాకారులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో దండే బోయిన సాయి కృష్ణ, సున్నపు రవి, జక్కుల సంతోష్, దోబ్బల రాజన్న, చిలుక సాయి పవన్, గుండాల ముఖేష్, sk సద్దాం, మదన్,నాగరాజ్, సాయి ప్రసాద్, సాగర్,అనిల్, మరియు క్రీడాకారులు పాల్గొన్నారు

## విద్య రంగ సమస్యల పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలం

**- ఏఐఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి భానోత్ రఘురాం నాయక్**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**




అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ కామారెడ్డి జిల్లా సమితి అధ్వర్యంలో కామారెడ్డి పట్టణం లోని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యాలయం లో బుధవారం రోజునజిల్లా ముఖ్య నాయకుల సమావేశం ఎర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఏఐఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి రఘురాం నాయక్ హాజరై మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా విద్యాసంస్థల ప్రారంభమై నేటికీ 15 రోజులు అవుతున్న విద్యార్థులకు స్కూల్ డ్రెస్సులు అదేవిధంగా అవసరమైనటువంటి మౌలిక సదుపాయాలు మరియు ఖాళీగా ఉన్నట్టు టీచింగ్ పోస్టులు భర్తీ చేయడంలో విఫలం అయిందని దాంతో పాటు వర్షాకాలం విద్యార్థులకు స్థితుల వ్యవస్థలో ఉన్న భవనాలు ఉండటం వలన వర్షాకాలంలో వర్షాలు పడి పెచ్చులు ఊడి భవనాలు కారుతూ విద్యార్థులకు అనేక ఇబ్బందులు పడుతున్న రాష్ట్ర ప్రభుత్వం పట్టించు కోకుండా వేయవరించడం సరికాదని అయిన అన్నారు. వెంటనే విద్యార్థు లకు అవసరమైనటువంటి మౌలిక సౌకర్యాలు దాంతోపాటు టీచింగ్, నాన్ టీచింగ్ ఖాళీగా ఉన్నటువంటి పోస్టులను భర్తీ చేయాలని. అద్దె భవనాలు నడుస్తున్న గురుకుల పాఠశాలలో సొంత భావన నిర్మించాలని అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో ఏఐఎస్ఎఫ్ కామారెడ్డి జిల్లా కన్వీనర్ పి శివప్రసాద్, ఎల్ సంపత్,సనత్,కుషాల్, రమేష్, శ్రీను పాల్గొన్నారు.

# చౌకబారు ఆరోపణలు మానుకోవాలి

**- కన్నె సురేందర్**

**సూర్య,భీమ్‌గల్**



బిజెపి నాయకులు చౌకబారు ఆరోపణలు చెయ్యడం మానుకోవాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు కన్నె సురేందర్ అన్నారు.ఇటీవల బీజేపీ నాయకులు చేసిన ఆరోపణల పై ప్రెస్ మీట్ నిర్వహిం చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ తాము మున్సిపల్ చైర్మన్ గా బాధ్యతలు తీసుకున్నాక సుమారు 60 లక్షల రూపాయలు పాత బకాయిలు చెల్లించడం జరిగిందన్నారు. బ్లీచింగ్ పౌడర్ కు 19 లక్షలు ఖర్చు చేసిన దాంట్లో అంతకుముందు జరిగిన రెండు సంవ త్సరాల పరిపాలనలో ఉన్న పెండింగ్ బిల్లు7 లక్షల రూపాయలు చెల్లించడం జరిగిందనీ మిగతా 12 లక్షలు సంవత్సరానికి 4 లక్షల చొప్పున 3 సంవత్సరాలకు బీచ్ పౌడర్ కు ఖర్చు చేయడం జరిగిందన్నారు.అలాగే డ్రిల్లింగ్ బోర్లు 34 లక్షలు ఖర్చు చేశారని అని ఆరోపణలు చేశారని ప్రతి కౌన్సిలర్ కు కో ఆప్షన్ మెంబర్ కి అన్ని కలిపి 28 లక్షలు ప్రొసిడింగ్లు ఇవ్వడం జరిగిందన్నారు. మిగతా 6 లక్షల రూపాయలు 1చొక్కాయ గుట్టకు బోరు మోటర్ ,అయ్యప్పగుట్టకు బోరు మోటర్,బ్రహ్మంగారి గుట్ట సంతోష్ నగర్ తండ దగ్గర బోరు మోటర్ 4 కొత్త యూత్ రూమ్ దగ్గర బోరు మోటర్ 3. జెసిబి ట్రాక్టర్లు ఆటోలో రిపేరు 11 లక్షలు లో పాత బకాయిలు 1,50,000 రూపాయలు చెల్లించడం జరిగిందన్నారు.మిగతా 3 సంవత్సరాల జెసిబి రిపేరుకు కి 4 లక్షల ఖర్చు మిగతాది 2 ఆటోలు పెద్ద మొత్తంలో డ్యామేజ్ కావడంతో 180000 రూపాయలు ఖర్చు చేయడం జరిగిందన్నారు. చెట్ల ఖర్చు 15 లక్షల రూపాయలు ఖర్చు చేస్తే పాత బకాయిలు మూడు లక్షల రూపాయలు మిగతా ఒక్కొక్క కౌన్సిలర్ కి లక్ష రూపాయలు ఇచ్చామన్నారు. మొరం ఖర్చు 16 లక్షల రూపాయల్లో పాత బిల్లు 3 లక్షల రూపాయలు చెల్లించామని మిగతా 13 లక్షలు ప్రతి సంవత్సరానికి దసరా, బతుకమ్మ, గణేష్ ఉత్సవాలకు ముందుగా మొరం వేశామని అన్నారు. ఒక్కొక్క సంవత్సరానికి రెండు లక్షల చొప్పున మూడు సంవత్సరాలకు 6 లక్షలు ఖర్చు చేయడం జరిగిందన్నారు. మిగతా 7 లక్షల రూపాయలు 1వార్డులో శర్మ నాయక్ ఇంటి నుంచి ఆర్ అండ్ బి రోడ్ వరకు నూతన మొరం రోడ్డు వేశామని.,రాజు నాయక్ ఇంటి నుండి మెండోరా మోహన్ ఇంటి వరకు మొరం రోడ్డు వేయడం జరిగింది 3.శివాలయం రోడ్డు మొరం వేయడం జరిగింది 4. చదరక్ పాస్టర్ ఇంటి నుండి నర్సరీ వరకు మొరం వేయడం జరిగింది బాపూజీ నగర్ కాలనీలో రెండుసార్లు మొరం వేయడం జరిగిందన్నారు. మొత్తం 1కోటి 93 లక్షల ఖర్చు జరిగిందని అని బిజెపి నాయకులు ఆరోపణ చేస్తున్నారు దానిలో నుండి పాత బకాయిలు రెండు సంవ త్సరాలు 65 నుంచి 70 లక్షల ఖర్చు చెల్లించడం జరిగింది మిగతా 3 సంవ త్సరాల 1 కోటి చిల్లర ఖర్చు చేయడం జరిగింది ఈ ఖర్చులు మొత్తం మునిసి పల్ పాలకవర్గం తీర్మానం ప్రకారం ఖర్చు చేశామని ఇదివరకే విజిలెన్స్ విచారణ జరిగిందనీ , అంతకు ముందు జరిగిన రెండు సంవత్సరాల పాలనలో జరిగిన ఖర్చులు అభివృద్ధిలో పైన కూడా వివరణ తీసుకుంటే పూర్తి ఆదాయ, వ్యయ ఖర్చు ,చెల్లింపు విషయా లు పూర్తిగా తెలుసుకోవచ్చన్నారు. బిజెపి నాయ కులు ఏటువంటి విచారణ అయిన చేసుకోవచ్చని ,తమపై అనవసరమైన ఆరోపణలు చెయ్యడం మానుకోవాలన్నారు.స్థానిక ఎన్నికల్లో గెలవాలని తమ పై బిజెపి నాయకులు ఆరోపణలు చేసి లబ్ధి పొందే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బోధిరే స్వామి,కుంట రమేష్,జేజే నర్సయ్య,అనంత రావు,సతీష్, సాయి బాబ , దినేష్ తదితరులు పాల్గొన్నారు.

# బిల్లులు త్వరగా చెల్లించండి

**- మాజీ సర్పంచుల ఆవేదన**

**సూర్య రాజంపేట**



కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా గత ప్రభుత్వ హయాంలో జరిగిన పరిణామాలను సమీక్షిస్తే, సర్పంచులు అధికారుల ఒత్తిడికి లోనై అనేక అభివృద్ధి పనులు చేపట్టి, వాటికి సంబంధించి బిల్లులు ఇప్పటికీ చెల్లింపుల జాబితాలోకి రాకపో వడం వారి బాధలకు ప్రధాన కారణమైంది.గత ప్రభుత్వాల సమయంలో తక్షణ ప్రకటనల ద్వారా బిల్డర్లను నియమించి పనులు చేయించగా, అప్పట్లో పదవిలో ఉన్న సర్పంచులపై బాధ్యత వేసి వాటిని పూర్తి చేయించారు. కానీ చివరకు బిల్లుల చెల్లింపుల విషయంలో ప్రభుత్వం చేతులు ఎత్తేయడంతో, అనేక గ్రామాల్లో అప్పులు, బ్యాంక్ ఒత్తిడులు, పనిదారుల ఆందోళనలు తలెత్తాయి. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత పరిస్థితి మెరుగవుతుందని మాజీ సర్పంచులు ఆశించారు. కానీ గడచిన 18 నెలల్లో వారి బిల్లులకు సంబంధించి ఒక్క రూపాయి కూడా విడుదల కాకపోవడంతో తీవ్ర నిరాశ చెందుతున్నారు. ప్రస్తుతం స్థానిక సంస్థల ఎన్నికల ప్రకటనలు వెలువడిన నేపథ్యంలో ప్రభుత్వం తమను పూర్తిగా విస్మరించిందనే భావన బలపడింది. దీనివల్ల అనేకమంది మాజీ సర్పంచులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం, జిల్లా కలెక్టర్, సంబంధిత శాఖలు తమ సమస్యలను అర్థం చేసుకొని తక్షణమే బకాయిల చెల్లింపులు చేపట్టాలని కోరుతున్నారు. లేదంటే, గతంలో చేసిన అభివృద్ధి పనులపై తమ హక్కుగా గ్రామపంచాయతీ ఆస్తులపై స్వాధీనం చేసుకునే మార్గం తప్పదని హెచ్చరిస్తున్నారు.ఇదే కాకుండా, సర్పంచులు తమ మనోవేదనను తెలియజేస్తూ, తీవ్రంగా స్పందిస్తూ, ధైర్యం లేని వారిగా ముద్ర వేయకుండా తమకు న్యాయం చేయాలని, లేనిపక్షంలో ఆత్మహత్యలు కూడా తప్పవని పేర్కొన్నారు. ఇది ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ఓ తుది హెచ్చరికగా భావించాల్సిన అవసరం ఉంది.ఇదిలా ఉండగా, ఆర్థిక శాఖ మంత్రి ఉపముఖ్యమంత్రి ఇటీవల ఒక ప్రకటనలో గత సర్పంచులకిచ్చే బకాయిల కోసం రూ.158 కోట్లు మంజూరు చేసినట్లు వెల్లడించారు. ప్రతి గ్రామపంచాయతీకి రూ.10 లక్షల లోపు చెల్లింపులు చేపట్టనున్నట్లు తెలిపారు. కానీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాత్రం గత ప్రభుత్వ హయాంలో జరిగిన పనులకు తమ ప్రభుత్వానికి సంబంధం లేదని బహిరంగంగా ప్రకటించడం తో, సర్పంచుల నిరాశ మరింత తీవ్రమవుతోం ది.ఈ నేపథ్యంలో మాజీ సర్పంచులు ప్రభుత్వాని కి గట్టిగా ఒక సందేశం ఇస్తూ, తాము చేసుకున్న అప్పులు, గ్రామాభి వృద్ధికి వెచ్చించిన ధనాన్ని తిరిగి పొందే వరకూ పోరాటం ఆగదని స్పష్టం చేస్తున్నారు. బిల్లుల చెల్లింపుతోపాటు, తన పదవి కాలంలో సజావుగా పనిచేసిన ప్రతి సర్పంచుకూ గౌరవం దక్కేలా చూడాలని డిమాండ్ చేస్తున్నా రు. వారు చివరిగా ప్రభుత్వం తక్షణమే స్పందిం చి న్యాయం చేయాలని, లేకపోతే గ్రామీణ పాలన సంక్షోభంలోకి చేరుతుందని హెచ్చరిస్తున్నారు.ఇది కేవలం బిల్లుల సమస్య కాదు, గ్రామ అభివృద్ధి, ప్రజల నమ్మకాలకు న్యాయం జరిగేలా చేయాలని కోరే ప్రజా ప్రతినిధుల గళం. సర్పంచుల బాధలను ప్రభుత్వం గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలి అనే దిశగా ఇది ఓ ప్రజా పిలుపుగా భావించాలి అని అన్నారు.

# గ్రామాల్లో పారిశుద్ధ్యం లోపించకుండా చూడాలి

**- ఎంపీడీవో**

**సూర్య నిజాంసాగర్**



మండలంలోని గ్రామాల్లో పారిశుద్ధ్యం లోపించకుండా చూడాలని ఎంపీడీవో గంగాధర్ అన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో గ్రామపంచాయతీ కార్యదర్శులు గ్రామీణ ఉపాధి హామీ సిబ్బం దితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంపీడీవో గంగాధర్ మాట్లా డుతూ రానున్న వర్షాకాలంలో గ్రామాల్లో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చూడాలన్నారు. ఇంటి పన్నులను 100% వసూలు చేయాలన్నారు వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులు రాకుండా జాగ్రత్తలు పాటించాలని కార్యదర్శులకు సూచించారు. గ్రామాల్లో గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలు, పనులు జరుగుతున్న తీరు పై చర్చించారు. ఈ సమావేశంలో ఎన్ఆర్ ఈజీఎస్ ఏపిఓ శివకుమార్, ఆర్డబ్ల్యూ ఎస్ ఏఈఈ. సుమలత,, హౌసింగ్ ఏఈఈ గంగ ప్రసాద్, లు పాల్గొన్నారు.

## మత్తు పదార్థాలకు ఆకర్షితులు కావద్దు

**- ఏసిపి వెంకటేశ్వర రెడ్డి**

**సూర్య ఆర్మూర్ ప్రతినిధి**



యువత మత్తు పదార్థాలకు అలవాటు పడకుండా అవగాహన కలిగి ఉండాలని ఆర్మూర్ ఏసిపి వెంకటేశ్వర రెడ్డి సూచించారు. ఆర్మూర్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటుచేసిన అవగాహన సదస్సు కార్యక్రమంలో ముఖ్య అతిథి గా పాల్గొని మాట్లాడారు. యువత విద్యార్థులు గంజాయి మత్తు పదార్థాల విషయంలో దూరంగా ఉండాలన్నారు. విద్యార్థులు చక్కటి చదువులు చదువుతూ అనుకున్న లక్ష్యాలను చేదించేందుకు కృషి చేయాలన్నారు. తల్లిదండ్రులు ఉపాధ్యాయులు చెప్పిన విషయాలను గ్రహించి ముందుకు సాగాలన్నారు. ప్రభుత్వం అందించే సౌకర్యాలను సద్వినియోగం చేసుకుంటూ ప్రయోజకులు కావాలని ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఆర్మూర్ సిఐ సత్యనారాయణ గౌడ్, సిడిపిఓ భార్గవి, నలిని, కళాశాల ప్రిన్సిపాల్ దయానంద రెడ్డి, ఐసీడీఎస్ సూపర్వైజర్లు శ్రీదేవి నలిని వెంకటరమణ, షీ టీం సభ్యులు సుమతి, విగ్నేష్, పుష్ప, కళాశాల అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## దేవుళ్ల పేరుతో ఎమ్మెల్యే రాజకీయాలు

**- జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాసరావు**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



దేవుళ్ల పేరుతో కామారెడ్డి ఎమ్మెల్యే రాజకీయాలు చేస్తున్నారని డీసీసీ అధ్యక్షుడు కైలాస్ శ్రీనివాస్ రావు ఆరోపించారు. పార్టీ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కామారెడ్డి ఎమ్మెల్యే వెంకట రమణారెడ్డికి ఎన్నికలు రాగానే ప్రజలు, ప్రజాక్షేత్రం గుర్తొస్తాయన్నారు. గత ఎన్నికల ముందు గుళ్ల గోపురాలు తిరుగుతూ దేవుడిపేరు అబద్ధపు హామీలు ఇచ్చి ఇప్పుడు శఠగోపం పెట్టారన్నారు. కామారెడ్డిని అభివృద్ధి చేయమని కోరితే హైదరాబాద్ వెళ్లి హైడ్రా గురించి మాట్లాడతారని ఎద్దేవా చేశారు.

**- భూకబ్జాలు అలాగే ఉన్నాయి**

ఎమ్మెల్యే చేసిన వాగ్దానాలు ఒకటి కూడా అమలు చేయలేదని శ్రీనివాస్ రావు పేర్కొన్నారు. ఇంటి వద్ద న్యాయవాద బృందాన్ని ఏర్పాటు చేసి కబ్జాలకు గురైన భూములను ఇప్పిస్తానని ప్రగల్భాలు పలికారని, ఎంతమందికి న్యాయం చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యేకు దమ్ముంటే ముందు కామారెడ్డి డిగ్రీ కాలేజ్ భూముల్లో జరిగిన కబ్జాల గురించి మాట్లాడాలన్నారు. గ్రామ గ్రామాన ఫిర్యాదుల పెట్టెను పెడితే ఎంతమంది ఫిర్యాదు చేశారు.. ఎంతమందికి న్యాయం చేశారో చెప్పాలన్నారు. అభివృద్ధి జరుగుతుంటే సహించలేక ప్రొటోకాల్ జగడం మొదలుపెట్టారని, ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం సహకరించడం లేదంటూ అబద్ధపు మాటలు మాట్లాడుతున్నారన్నారు. ఎమ్మెల్యేగా గెలిచి 18 నెలలు గడుస్తున్నా.. కేంద్ర నిధులు తేలేదని, రాష్ట్ర నిధులు తీసుకొచ్చి కామారెడ్డిని అభివృద్ధి చేస్తామంటే దానిపై ఫిర్యాదులు చేస్తూ అడ్డుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సొంతంగా రూ. 150 కోట్ల నిధులు తెచ్చి చేస్తానన్న అభివృద్ధి ఏమైందని ప్రశ్నించారు. కార్యక్రమంలో గ్రంథాలయ ఛైర్మన్ చంద్రకాంత్ రెడ్డి, పీసీసీ జనరల్ సెక్రెటరీ ఇంద్రకరణ్ రెడ్డి, పట్టణాధ్యక్షుడు పండ్ల రాజు, కాంగ్రెస్ మండలాధ్యక్షులు నౌసిలాల్ నాయక్, గూడెం శ్రీనివాస్ రెడ్డి, భీంరెడ్డి పాల్గొన్నారు.

## లబ్ధిదారులు ఇండ్లను నిర్మాణం చేసుకోవాలి

**సూర్య రెంజల్:**



కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నిరుపేదలను గుర్తించి, లబ్ధిదారులకు ఇండ్లను మంజూరు చేయడం జరిగిందని వాటిని నిర్మాణం చేసుకోవాలని కాంగ్రెస్ నాయకులు అన్నారు. రెంజల్ మండలంలోని కందకుర్తి గ్రామంలో 28 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల గృహాల మంజూరు పత్రాలను అందజేయడం జరిగిందని పంచాయతీ కార్యదర్శి నవీన్ తెలిపారు. అందులో లబ్ధిదారులు కొందరు ముందుకు రాకపోవడంతో ఇండ్ల నిర్మాణం చేపట్టకపోవడంతో వారికి ఇచ్చిన గడువు పూర్తి అవుతున్న సందర్భంగా గ్రామస్తులతో కలిసి సమావేశాన్ని నిర్వహించారు. నిర్మాణం చేసుకో లేనటువంటి వారు ముందుకు వచ్చి తీర్మానం పత్రం అందజేయాలని నాయకులు సూచించారు. రెండవ విడతలో మంజూరై లబ్ధిదారులకు వాటిని కేటాయించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గయాసొద్దీన్, మీర్జా అవేజ్ బేగ్, సిరాజ్ బేగ్, గ్రామస్తులు, లబ్ధిదారులు తదితరులు ఉన్నారు.

# గ్రామీణ గృహ నిర్మాణాల్లో నూతన శకం: పెంకల నుంచి రేకుల దిశగా మార్పు

**-రేకుల పైకప్పులు - ఆకర్షణతో కూడిన ఆధునికత -పెంకలపైకప్పుల చల్లదనం - గత శతాబ్దపు గ్రామీణ అందం**

**- కొత్త తరం యువతా దృష్టిలో ఇంటి నిర్మాణ ధోరణి. అర్థవంతమైన డిజైన్‌కి తక్కువ వ్యయం - రేకుల విజయరహాసం**

**సూర్య రాజంపేట**



రాజంపేట మండల కేంద్రంలోని గృహ నిర్మాణ పద్ధతులు గత కొన్ని దశాబ్దాల లో గణనీయమైన మార్పు చెందినట్లు స్పష్టంగా కనిపిస్తోంది. పూర్వ కాలంలో ఇళ్ల నిర్మాణంలో ఉపయోగించబడే పదార్థాలు, శైలి, నిర్మాణ పద్ధతులు పూర్తిగా ప్రకృ తికి అనుగుణంగా ఉండే వి. ముఖ్యంగా పైకప్పు లు పెంక లతో నిర్మించడం వలన గృహంలో ఉష్ణోగ్రత నియంత్రిత స్థాయిలో ఉండేది. వేసవి కాలంలో పెంకలతో చేసిన పైకప్పులు చల్లదనా న్ని ఇస్తుండగా, చలికాలంలో అంతర్గత ఉష్ణతను నిలిపి ఉంచే విధంగా పనిచేసేవి. పెంకలతో నిర్మాణ వ్యయం తక్కువగా ఉండటంతో పాటు, అందుబాటులో ఉన్నవాటిని ఉపయోగించడం వల్ల గ్రామీణ ప్రాంతాల్లో ఎక్కువగా ఈ పద్ధతిని అనుసరిచేవారు. పెంకలతో నిర్మించిన ఇళ్లకు గాలివానలు గాలి తీవ్రంగా వీచే ప్రాంతాల్లో ముప్పు ఎక్కువగా ఉండేది. పైకప్పుల పునరుద్ధ రణ అవసరం అవుతూ ఉండేది. కాలక్రమేణా సిమెంట్ టైల్స్, కాంక్రీట్ స్లాబులు వంటి ఆధుని క నిర్మాణ పద్ధతులు గ్రామాల్లో ప్రవేశించాయి. కానీ గత కొద్ది సంవత్సరాలుగా రాజంపేట మం డల కేంద్రంలో రేకులతో ఇంటి పైకప్పులు వేయ డం ఒక నూతన ధోరణిగా ఏర్పడింది. ఈ ధోర ణి ముఖ్యంగా నగర ప్రాంతాల్లో ఎక్కువగా వాడే ప్రాక్టీస్ నుంచి గ్రామాల వైపు పాకింది. రేకుల పైకప్పులు ఏర్పాటు చేయడం వల్ల నిర్మాణ వ్యయం కొంత మేర తగ్గుతుంది. పైగా వీటి శ్రద్ధాకర్షకమైన రూపకల్పన వల్ల బయట నుంచి చూస్తే ఆకర్షణీయంగా ఉంటుంది. వివిధ రంగు ల్లో లభించే ఈ రేకులు గృహ ఆకృతిని ప్రత్యేకం గా మలుస్తాయి. అత్తపుట్టలో వేసే థర్మోకోల్ లేయర్స్ లేదా అండర్ లైనింగ్ వల్ల వేసవిలో వేడి తక్కువగా ఉంటుందని, ఇళ్ల యజమానులు అంటున్నారు. రాజంపేట మండలంలోని ఈ రకమైన నిర్మాణాలు ఇటీవల కాలంలో ఎక్కువగా కనిపిస్తున్నాయి. యువత ఆధునికత వైపు మొగ్గు చూపుతుండటంతో పాత తరహా పెంకల ఇళ్లకు బదులుగా, దృఢత్వం, దృశ్య పరిమాణం కలిగిన రేకుల పైకప్పులను ప్రాధాన్యతనిస్తున్నట్లు గృహ నిర్మాణాల్లో పాల్గొంటున్న మేస్త్రీలు చెబుతున్నారు. అయితే రేకులపైకప్పులనేపనిలో కొన్ని అంశాలు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. భద్రత పరంగా మన్నికైన స్టీల్‌ఫ్రేమ్‌లు వాడాలి. ఎండల ప్రభావం తో రేకులు సడిలిపోకుండా జాగ్రత్తలు తీసుకో వాలి. కాలక్రమంలో వర్షాలు, తుపాన్లు వంటి ప్రకృతి వైపరీత్యాల ప్రభావానికి లోనవక పోవాల ంటే సాంకేతికంగా రీన్ఫోర్స్ మెటీరియల్స్ వాడా ల్సి వస్తుంది. అందుకే కొందరు పెంకలతో చేసి న చల్లదనాన్ని కోల్పోకుండా, డిజైన్ పరంగా రేకుల ఆకర్షణ కూడా పొందేలా మిశ్రమ పద్ధతి ని కూడా ప్రయోగిస్తున్నారు. ఇది కేవలం నిర్మాణ శైలిలో మార్పే కాక, గ్రామీణ జీవనశైలి లోనూ మార్పును ప్రతిబింబిస్తోంది. ఒకప్పుడు ఆవులకు, కుందేలలకు గుమస్తా విధానం ఉండగా, ఇప్పుడు గోడలపై సీసీ ప్లాస్టెరింగ్, ప్లాస్టిక్ పైపుల వ్యవస్థ, అధునాతన అల్యూమి నియం కిటికీలు దర్శనమి స్తున్నాయి. ఇది గ్రామీణ ఆధునీకరణ దిశగా ముందుకు సాగుతున్న దృక్పథంగా చూడవచ్చు. ప్రభుత్వం పక్కా ఇల్లు, ఇందిరమ్మ ఇల్లు వంటి పథకాల ద్వారా వాస్తవికంగా పూర్వపు నిర్మాణ శైలికి ప్రత్యామ్నా యంగా ఆధునికతను అందించ డంలో ప్రాధాన్య తనిస్తున్నా, అదే సమయంలో పర్యావరణ అను కూలతను దృష్టిలో ఉంచుకొని పెంకలు వంటి సహజ నిర్మాణ పదార్థాలను మరింతగా ప్రోత్స హించాల్సిన అవసరం ఉంది. ఈ మార్పు జ్ఞాన దృష్టిలో చూస్తే ఇది ఒక శ్రేణి అభివృద్ధి ప్రక్రియ లో భాగం. కానీ ఇది కేవలం దృష్టిని ఆకర్షించేం దుకు నిర్మించే తాత్కాలిక నిర్మాణమా లేక దీర్ఘకా లిక వాడకానికి అనువై నదా అన్నదానిపై ఇంకా గణాంకాత్మక అధ్యయ నాలు అవసరం. రాజం పేట మండల కేంద్రం నిర్మాణ మార్పులు చూస్తు ంటే గ్రామాల పురోగతి కి ఇది ఒక సూచికగా భావించవచ్చు. రాబోయే రోజుల్లో ఈ విధానాలు ఎంత వరకూ విస్తరించ బోతున్నాయో కాలమే నిర్ణయించాలి.





# ఫేక్ ఇన్సూరెన్స్ కేసు,రీ ఇన్వెస్టిగేషన్

**-ఫేక్ ఇన్సూరెన్స్ ఉచ్చులో పడొద్దు -సీఐ రవీందర్ నాయక్**

**సూర్య,లింగంపేట్**

ఫేక్ ఇన్సూరెన్స్ కేసు,ఎస్పీ ఆదేశాల మేరకు రీ ఇన్వెస్టిగేషన్ జరుగుతుందని ఫేక్ ఇన్సూరెన్స్ ఉచ్చులో పడి మోసపోవద్దని ఎల్లారెడ్డి సర్కిల్ ఇన్స్పెక్టర్ రవీందర్ నాయక్ వాహనదారులకు సూచించారు. ఆయన బుధవారం లింగంపేట్ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఫేక్ ఇన్సూరెన్స్ వివరాలు వెల్లడిం చారు. 2019-2020 సంవత్సరంలో హైదరా బాద్ అబిడ్స్ కు చెందిన రిలయన్స్ జనరల్ ఇన్సూరెన్స్ మేనేజర్ గురువర్ధన్ పేర్ల ఫిర్యాదు మేరకు లింగంపేట్ మండల కేంద్రానికి చెందిన సుప్పాల రాజు ను విచారణ చేయగా తన టాటా మ్యాజిక్ టీఎస్ 02 యుబి 8937 నెంబర్ గల దానిని తాడువాయి మండలం చిట్యాల గ్రామా నికి చెందిన దూదేకుల మౌలానకు విక్రయించా నని తెలిపారు. మౌలానా మ్యాజిక్ నడుపుతుండగా




మ్యాజిక్ బోర్లా పడడంతో రిలయన్స్ ఇన్సూరెన్స్ క్లైమ్ చేయడం కోసం ఆటో డాక్యుమెంట్లను హైదరాబాద్ ఆఫీస్ కు పంపించారు. అట్టి ఇన్సూ రెన్స్ డాక్యుమెంట్లు ఫేక్ అని తేలింది. సుప్పల రాజు తన టాటా మ్యాజిక్ తాడువాయి మండల ం కన్కల్ గ్రామానికి చెందిన ఏనుగు సాయి రెడ్డి వద్ద ఇన్సూరెన్స్ క్లెయిమ్ చేసినట్టు సుప్పాల రాజు విచారణలో వెల్లడించారు. ఇట్టి విషయంలో లింగ ంపేట్ పోలీసులు ఏనుగు సాయిరెడ్డి,శ్రావణ్ రెడ్డి లను అదుపులోకి తీసుకొని విచారణ చేయగా అది ఫేక్ ఇన్సూరెన్స్ డాక్యుమెంట్ తయారు చేసినట్టు వారు వెల్లడించి ఒప్పుకున్నారు. పోలీసు విచారణలో అదే కాకుండా వారు 500 ఫేక్ ఇన్సూరెన్స్ డాక్యుమెంట్లు క్రియేట్ చేసి బాధితు లకు ఇచ్చినట్లు వెల్లడించారని ఆయన పేర్కొన్నా రు. వారిపై ఎఫ్ఐఆర్ నమోదు చేసి ఐపీసీ 220,420,468,471, సెక్షన్లలో క్రింద కేసు నమోదు చేసి వారిని రిమాండ్ కు తరలించామ న్నారు. జిల్లా ఎస్పీ ఆదేశాలనుసారం ఇట్టి కేసును బాధితులకు న్యాయం చేయడం కోసం రీ ఇన్వెస్టి గేషన్ చేయడం జరుగుతుందన్నారు. ఎవరైనా బాధితులు వారి వద్ద రిలయన్స్ ఇన్సూరెన్స్ పొందినట్లయితే తమని సంప్రదిస్తే పూర్తి న్యా యం చేయడం కోసం వీలుంటుందన్నా రు. తమ సెల్ నెంబర్ 8712686159 ఫోన్ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో లింగంపేట ఎస్సై వెంకట్రావు, ప్రొహిబిషన్ ఎస్సై అరుణ్ కుమార్, హెడ్ కానిస్టేబుల్ పెంటయ్య,కానిస్టేబుల్ సంపత్,పోలీసు సిబ్బంది ఉన్నారు.

### కుమారుడిని ప్రభుత్వ పాఠశాలలో

# చేర్పించిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు

**సూర్య బోధన్ రూరల్**

సాలూర మండల కేంద్రానికి చెందిన ఉపాధ్యాయుడు కల్లూరి శంకర్ మండలంలోని జాడి జమాల్పూర్ గ్రామంలో ఎస్జిటి ఉపాధ్యాయులు గా పనిచేస్తున్నారు. ప్రైవేటు పాఠశాలలో చదువుతున్న తన కొడుకు సిద్ధార్థ్ ని సాలూర జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో 9వ తరగతిలో చేర్పించి అందరికి ఆదర్శంగా నిలుస్తున్నాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలోనే నైపుణ్యం గల ఉపాధ్యాయులు ఉంటారని ఆయన అన్నారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారిని మంజుష ఉపాధ్యాయుడు శంకర్ ని అభినం దించారు. ఈ సందర్భంగా ఆవిడ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విలువలతో కూడిన నాణ్యమైన విద్య ఉంటుందని అందరూ తల్లిదండ్రులు తమ పిల్లలను



ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలలో ప్రైవేటు విద్యాసంస్థలకు ధీటుగా విద్య ఉంటుందని గుర్తు చేశారు. ప్రభుత్వ పాఠశాలలో విద్య బోధనలతో పాటు పాఠ్యపుస్తకాలు, స్కూల్ యూనిఫామ్ లు మధ్యాహ్నం భోజనం ఉచితంగా ప్రభుత్వం అందిస్తుందని అన్నారు

# మాదకద్రవ్యాలనునిర్మూలిద్దాం

**- సబ్ కలెక్టర్ కిరణ్మయి**

**సూర్య-బాన్సువాడరూరల్**



మాదకద్రవ్యాల నిర్మూలన ప్రతి ఒక్కరు బాధ్యతగా తీసుకో వాలని బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి అన్నారు. బుధవారం అధికారులు, విద్యార్థులతో కలిసి పట్టణ ంలోని ప్రధాన వీధుల గుండా మాదకద్రవ్యాలపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం మాదక ద్రవ్యాల నిర్మూలన పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈసందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ మాదకద్రవ్యాలకు అలవాటు పడితే తక్షణం ఆనందా న్ని ఇచ్చినా, దీర్ఘకాలంలో భయంకరమైన వ్యాధుల బారిన పడతామన్నారు. సరదాగా మొదలయ్యే ఈ అలవాటు చివరకు బానిసగా మారుస్తుందన్నా రు. బాంధవ్యాలను మరచి ఒంటరిగా కృంగిపోయి చివరకు ఆత్యహత్యల కు దారి తీసే పరిస్థితి ఏర్పడుతుందన్నారు , మాదకద్ర వ్యాల నిర్మూలనకు ప్రజలందరూ ప్రతిజ్ఞ చేయాలన్నారు. అధికారు లు విధులపట్ల నిబద్ధతతో ఉంటూ, ఎవరు పిర్యాదు చేసిన వెంటనే స్పందించాలన్నారు. మాదకద్ర వ్యాలు కనిపించినా, అమ్ముతున్న వ్యక్తులు తారసపడిన వెంటనే స్పందించి పోలీస్,ఎక్సైజ్,రెవెన్యూ డిపార్ట్మెంట్ గాని సమాచారం అందించాలన్నారు. అధికారులు తక్షణమే చర్యలు తీసుకుంటారు అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, విధ్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపీటీసీని పరామర్శించిన రాష్ట్ర బిజెపి నాయకుడు

**సూర్య, నాగిరెడ్డిపేట్**



మండలంలోని చీనూర్ గ్రామ మాజీ ఎంపీటీసీ బోయిని బాలయ్య అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స పొందుతుం డగా విషయం తెలుసుకున్న రాష్ట్ర బిజెపి నాయకుడు, ప్రముఖ శాస్త్రవేత్త పైడి ఎల్లారెడ్డి బుధవారం మండల బిజెపి నాయకులతో కలిసి పరామర్శించారు. బాలయ్య ఆరోగ్య పరిస్థితి వివరాలను అడిగి తెలుసుకు న్నారు. అనంతరం మండలం లోని లింగంపల్లి గ్రామ బిజెపి బూతు అధ్యక్షుడు అంజయ్య తల్లి ఇటీవల మరణించడంతో వారి కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యంతో ఉండి ముందుకు సాగాలని ధైర్యం నింపారు. ఈ కార్యక్రమంలో మండల మాజీ ఎంపీపీ దివిటి రాజదాస్, మండల బిజెపి అధ్యక్షుడు శ్రీనివాస్, జిల్లా కార్యవర్గ సభ్యులు హన్మండ్లు, సీనియర్ నాయకులు దేవి సింగ్, భాస్కర్, రాజు, ఈశ్వర్ గౌడ్, కృష్ణ, సంతోష్ గౌడ్, విష్ణు, గణేష్, సిద్ది రాములు, రాజు లింగం, మణికంఠ పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ రికార్డులు తనిఖీ చేసిన ఎంపీడీవో

**-ప్రభాకర్ చారి**

**సూర్య, నాగిరెడ్డిపేట్**



మండలంలోని మాసాని పల్లి గ్రామపంచాయతీ రికార్డులను మండల పరిషత్ అభివృద్ధి అధికారి ప్రభాకర్ చారి బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ ప్రభాకర్ చారి మాట్లాడుతూ గ్రామ పంచాయతీ రికార్డుల నిర్వహ ణను పంచాయతీ కార్యదర్శులు మరింత సక్రమంగా ఉండేలా చూసుకోవాలన్నా రు, గ్రామములోని ప్రాథమిక పాఠశాలను పరిశీలించి పాఠశాలలో విద్యార్థు ల హాజరు రిజిస్టర్ ను, మధ్యాహ్నం భోజనాన్ని తనిఖీ చేశారు. విద్యార్థు లకు మధ్యాహ్న భోజనాన్ని రుచికరంగా ఉండేలా వడ్డించి పెట్టాల న్నారు. విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో చదువుకునేలా గ్రామంలో అవగాహన కల్పించాలని సంబంధించిన ఉపాధ్యాయులకు తెలియజేశారు . ఈ కార్య క్రమంలో గ్రామ కార్యదర్శి సుభాష్ రెడ్డి, కారోబార్ బైండ్ల నర్సింలు ఉన్నారు.

## పోలీస్ శాఖ వారి ఆధ్వర్యంలో టు కే రన్

**సూర్య వేల్పూర్**

అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగము అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా నేడు అనగా 26వ తేదీన వేల్పూర్ మండల కేంద్రంలో పోలీస్ శాఖ వారి ఆధ్వర్యంలో టు కే రన్ నిర్వహించనున్నట్లు పోలీస్ శాఖ వారు తెలియజేశారు. మాదకద్రవ్యాల పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఇట్టి కార్యక్రమం నేడు ఉదయం 6:30 గంటలకు బీసీ హనుమాన్ గుడి నుంచి ప్రారంభమవుతుందని ప్రతి ఒక్కరు పాల్గొని సహకరించాలని కోరారు

## మాదకద్రవ్యాల నిరోధానికి విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు

**- జిల్లా స్థాయి మాదక ద్రవ్యాల నిరోధక స్థాయి సమావేశంలో కలెక్టర్, సీపీ**

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**



మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాల నిరోధానికి విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి, పోలీస్ కమిషనర్ సాయి చైతన్య సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో బుధవారం కలెక్టర్ అధ్యక్షతన మత్తు పదార్థాల నిరోధక కమిటీ జిల్లా స్థాయి సమావేశం జరిగింది. పోలీస్ కమిషనర్ సాయి చైతన్య, సంబంధిత శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. మత్తు పదార్థాల నియంత్రణకు చేపట్టిన చర్యలపై చర్చించి, ఇకముందు అవలంభించాల్సిన చర్యలపై అధికారులకు కలెక్టర్, సీపీ దిశానిర్దేశం చేశారు. మాదక ద్రవ్యాల వల్ల కలిగే దుష్పరిణామాల గురించి ప్రజలలో అవగాహన పెంపొందించేందుకు సామాజిక మాధ్యమాలతో పాటు అందుబాటులో ఉన్న అన్ని అవకాశాలను వినియోగించుకోవాలని సూచించారు. కల్తీ కల్లు తయారీ కోసం వినియోగించే అల్ప్రాజోలంను కట్టడి చేసేందుకు గట్టి నిఘా ఉంచాలన్నారు. క్లోరోఫాం, డైజోఫాం, అల్ప్రాజోలం వంటి వాటిని వినియోగిస్తూ తయారు చేసిన కల్తీ కల్లు సేవిస్తుండడం వల్ల అనేక మంది అనారోగ్యాల బారిన పడుతున్నారని, కొంతమంది గర్భిణీ మహిళలు కూడా దీనిని సేవిస్తున్నట్లు తెలుస్తోందని, ఇది సదరు మహిళల ఆరోగ్యాన్ని దెబ్బ తీయడంతో పాటు పుట్టబోయే బిడ్డ ఆరోగ్యం పై కూడా తీవ్ర దుష్ప్రభావం చూపుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. దీనిని దృష్టిలో పెట్టుకొని గర్భిణీ స్త్రీలు కల్తీ కల్లు బారిన పడకుండా గ్రావంగ్రామాన అవగాహన కల్పించాలని సూచించారు. ముఖ్యంగా అంగన్వాడీ కార్యకర్తల ద్వారా క్షేత్రస్థాయిలో విస్తృత అవగాహన కల్పించాలని జిల్లా సంక్షేమ అధికారిణి రసూల్ బీని ఆదేశించారు. ప్రజలకు ప్రాణాంతకంగా పరిణమించే అల్ప్రాజోలం, క్లోరల్ హైడ్రేట్, డైజోఫామ్, గంజాయి వంటి మత్తు పదార్థాలను నియంత్రించే దిశగా అంకితభావంతో ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని హితవు పలికారు. నిరంతర దాడులు కొనసాగిస్తూనే, వీటి పట్ల ప్రజల్లో అవగాహన పెంపొందిస్తూ వారిని చైతన్యపర్చాల్సిన అవసరం ఉందని అన్నారు. పాఠశాలలు, కళాశాలల్లో మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాల నిరోధక కమిటీలను బలోపేతం చేస్తూ పూర్తి స్థాయిలో అవి పని చేసేలా చూడాలని విద్యా శాఖ అధికారులకు సూచించారు. మత్తు పదార్థాల నిర్మూలన కోసం ప్రభుత్వం కూడా ప్రత్యేక దృష్టిని కేంద్రీకరిస్తూ అనేక చర్యలు చేపడుతోందని కలెక్టర్ గుర్తు చేశారు. ఎక్కడైనా గంజాయి, క్లోరల్ హైడ్రేట్, డైజోఫామ్, అల్ప్రాజోలం వంటి వాటి రవాణా, విక్రయాలు జరుగుతున్నట్లు గమనిస్తే వెంటనే సంబంధిత శాఖల అధికారులకు సమాచారం అందించాలని, టోల్ ఫ్రీ నెంబర్ 1908 కు కూడా ఫోన్ చేసి సమాచారం తెలియజేయవచ్చని సీ.పీ సాయి చైతన్య సూచించారు. సమాచారం అందించిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అంకిత్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ లక్ష్మారెడ్డి, డీఈఓ అశోక్, జిల్లా వ్యవసాయ అధికారి వీరాస్వామి, డివిజనల్ ఫారెస్ట్ ఆఫీసర్ సుధాకర్, డీటీఓ ఉమా మహేశ్వరరావు, జిల్లా ఔషధ నియంత్రణ అధికారిణి శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ కార్డుల లబ్ధిదారుల వద్ద అధికంగా డబ్బులు వసూలు చేస్తే చర్యలు తప్పవు

**సూర్య రెంజల్**




మండలంలోని మీసేవ కేంద్రాలలో రేషన్ కార్డుల లబ్ధిదారుల వద్ద అధికంగా డబ్బులు వసూలు చేస్తే చర్యలు తప్పవని రెంజల్ తహసిల్దార్ శ్రవణ్ కుమార్ హెచ్చరించారు. బుధవారం తహసిల్దార్ కార్యాలయంలో పత్రిక విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేసి ఆయన మాట్లాడుతూ... మండలంలోని కొన్ని మీసేవ కేంద్రాల్లో దరఖాస్తుదారుల వద్ద ఆన్లైన్ చాలాన్ కు మించి డబ్బులు వసూలు చేస్తున్నారని తమకు ఫిర్యాదు వచ్చినట్లు తాహసిల్దార్ తెలిపారు .లబ్ధిదారుల దరఖాస్తుల గడువు ముగుస్తుందని కొందరు అపోహలను సృష్టించి, సోషల్ మీడియాలో ప్రచారం చేస్తున్నారని ఆయన అన్నారు. జిల్లా ఉన్నత అధికారుల ఆదేశాలు ఇప్పటివరకు రాలేదని, ప్రభుత్వం అందిస్తున్నటువంటి రేషన్ కార్డుల దరఖాస్తు నిరంతరంగా దరఖాస్తులను తీసుకోవడం జరుగుతుందని తాహసిల్దార్ తెలిపారు. అధిక డబ్బులు వసూలు చేస్తున్న మీసేవ కేంద్రాల సభ్యుల యొక్క వివరాలు లబ్ధిదారులు తెలిపినట్లైతే, వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తాహసిల్దార్ హెచ్చరించారు. ప్రజలు అపోహలను నమ్మి మోసపోవద్దన్నారు. ఏదైనా సమాచారాన్ని నేరుగా తహసిల్దార్ కార్యాలయంలో తెలుసుకోవాలన్నారు.

## వృద్ధురాలికి మెరుగైన చికిత్స అందించాలి..

**- కలెక్టర్ ఆదేశంతో జిల్లా కేంద్రానికి తరలింపు.**

**సూర్య,ఆర్మూర్**



ఆర్మూర్ పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పెర్కిట్ గ్రామానికి చెందిన బుజ్జమ్మ అనే వృద్ధురాలిని జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి బుధవారం పరామర్శించారు. అనా రోగ్యంతో బాధపడుతున్న బుజ్జమ్మను అంబులెన్స్ సిబ్బంది గమనించి ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించగా పట్టించుకోకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారని కలెక్టర్ కు ఫోన్ ల ద్వారా ఫిర్యాదు చేశారు. దీంతో స్పందించిన కలెక్టర్ ఆమె ఆరోగ్యం పరిస్థితి గురించి వైద్యులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. తక్షణమే బుజ్జమ్మకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని జిజిహెచ్ ఆసుపత్రి అధికారులను ఆదేశించారు. అయితే స్వస్థలమైన పెర్కిట్ కు చేరువలో ఉన్న ఆర్మూర్లో చికిత్స చేయించుకుంటానని బుజ్జమ్మ దూరపు బంధువులు చెప్పడంతో ఆమెను ఆర్మూర్ ఏరియా ఆసుపత్రిలో చేర్పించారు. ఈ మేరకు కలెక్టర్ బుధవారం ఆర్మూర్ ప్రభుత్వ ఆసుపత్రి సందర్శించి బుజ్జమ్మను పరామర్శించారు. ఆమె కాలికి తీవ్ర గాయం ఉందని మరింత మెరుగైన వైద్య సేవలు అవసరమని డిసిహెచ్ఎస్ డాక్టర్ శ్రీనివాస్ ప్రసాద్ కలెక్టర్ దృష్టికి తెచ్చారు. దీంతో బుజ్జమని తిరిగి జిజిహచ్ కు షిఫ్ట్ చేయాలని పూర్తిగా కోరుకునే వరకు మెరుగైన చికిత్స అందించాలని అవసరమైతే హైదరాబాద్ లోని గాంధీ ఆసుపత్రికి తరలించాలని కలెక్టర్ ఆదేశించారు.

## నిర్మాణం చేస్తున్న లబ్ధిదారుల వివరాలు నమోదు

**సూర్య రెంజల్**



రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసిన వాటిలో లబ్ధిదారులు చేపడుతున్న నిర్మాణ పనులను ఆన్లైన్లో నమోదు చేయడం జరుగుతుందని పంచాయతీ కార్యదర్శి సాయిలు తెలిపారు. బుధవారం రెంజల్ మండలంలోని నీలా పంచాయతీ పరిధిలో ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనుల వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి వాటి యొక్క వివరాలను ఆన్లైన్లో నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. లబ్ధిదారులకు రావలసిన నిధులను విడతల వారీగా అందజేయడం జరుగుతుందని, దానికి సంబంధించిన నిర్మాణ పనుల యొక్క వివరాలను తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఆయన వెంట లబ్ధిదారులు, పంచాయతీ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండాలి

**సూర్య వేల్పూర్**



వేల్పూర్ మండలం అంక్సాపూర్ ఉన్నత పాఠశాలలో సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కార్యక్రమాన్ని మండల ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో మెడికల్ సిబ్బంది నిర్వహించారు. ఇందులో భాగంగా హెల్త్ సూపర్వైజర్ ఎస్తేర్ మాట్లాడుతూ వర్షాకాలం సమీపించిన దృష్ట్యా పాఠశాల పరిసర ప్రాంతాల్లోని అలాగే ప్రతి ఒక్కరి ఇంటి వద్ద కూడా శుభ్రతను పాటించి సీజనల్ వ్యాధులు రాకుండా కాపాడుకోవాలి అన్నారు. పిల్లలు కచ్చితంగా చేతులు శుభ్రంగా కడుక్కోవాలని దీనిపై ఉపాధ్యాయులు దృష్టి సారించినట్లయితే ఉపయోగకరంగా ఉంటుందన్నారు. చేతుల శుభ్రతలపై కొన్ని మెలకువలను మీడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్ హరిప్రియ విద్యార్థులకు వివరించారు. అలాగే డెంగ్యూ మలేరియా వ్యాధులపై అవగాహన కల్పించారు. ఇంట్లో వద్ద పాత టైర్లలో లో గాని కూలర్ లోగాని మొక్కకుండిలో కూడా నిల్వ ఉన్న నీరును తొలగించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం శ్రీలత ఆశ వర్కర్లు, బాలలక్ష్మి ఉపాధ్యాయులు రఘునాథ్, లక్ష్మి, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు,

## అమిత్ షా సభను విజయవంతం చేయాలి

**సూర్య వేల్పూర్**



ఈనెల 29వ తేదీన పసుపు బోర్డు ప్రారంభోత్సవానికి నిజామాబాద్ నగరానికి విచ్చేస్తున్న అమిత్ షా సభను విజయవంత చేయాలని వేల్పూర్ మండల శాఖ బిజెపి అధ్యక్షులు బయల్దేరి నవీన్ తెలిపారు. ఇందులో భాగంగా ఈరోజు పచ్చల నడుకుడ గ్రామంలో పర్యటించి రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని పసుబోర్డును కేంద్ర కార్యాలయం నిజామాబాద్ లో ఏర్పాటు చేయడం చాలా ఆనందదాయక విషయమని అన్నారు. ఇట్టి సభను విజయవంతం చేయడానికి ప్రతి గ్రామం నుండి రైతులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఇటి కార్యక్రమంలో వేల్పూర్ మండలం బిజెపి నాయకులు మండల కార్యదర్శి సతీష్, రవి పటేల్, శ్రీను, రాజన్న, బాదు గుణ శ్రీనివాస్, గణేష్, అంకన్న గారి రుక్మయ్య, లారీ బుచ్చన్న, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ వైర్లు లాగుతు కూలి మృతి

**సూర్య- నవీపేట్**





విద్యుత్ తీగలే యమపాశాలుగా మారి రోజువారి కూలిని సజీవ దహనం చేసిన విషాద ఘటన మండలంలో గల లింగాపూర్ గ్రామంలో చోటుచేసుకుంది. స్థానికులతో పాటు ఎస్సై వినయ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం. లింగాపూర్ గ్రామానికి చెందిన రైతు కల్లెం శివకుమార్ పొలంలో తెగిపడిన విద్యుత్ తీగలను లాగడానికి అదే గ్రామానికి చెందిన రెంజర్ల పోశెట్టి (44) బుధవారం ఉదయం తెగిపడిన విద్యుత్ వైర్లను లాగడానికి కూలీ పనులకు వెళ్లిన పోశెట్టి ట్రాన్స్ఫారం ఆఫ్ చేసి విద్యుత్ స్తంభం పైకి ఎక్కి విద్యుత్ వైర్లను లాగుతుండగా పైన గల 11 కెవి విద్యుత్ లైన్ కు చేయి తగలడంతో కరెంట్ షాక్ తగిలి వైర్లపైనే వేలాడి సజీవ దానం అయ్యాడని తెలిపారు. ఇట్టి విషయమై మృతుడి భార్య రేంజర్ల సావిత్రి (30) ఫిర్యాదు మేరకు విద్యుత్ స్తంభం పై నుండి మృతదేహాన్ని కిందికి దించి, పంచనామ నిర్వహించి, కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జిల్లా కేంద్రంలో గల ఆసుపత్రికి తరలించడం జరిగిందని తెలిపారు.

## ఆల్ ఇండియా బంజారా సేవ నూతన కమిటీని సన్మానించిన రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**



నిజామాబాద్ రూరల్ క్యాంప్ ఆఫీస్ లో సిరికొండ మండలం ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం నూతన కమిటీ నిజాంబాద్ రూరల్ ఎమ్మెల్యే రేకులపల్లి భూపతిరెడ్డి ని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. అనంతరం నిజాంబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలుపుతూ, నూతన కార్యవర్గాన్ని సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డెలికేట్ శేఖర్ గౌడ్, డిసిసి ప్రధాన కార్యదర్శి భాస్కర్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎర్రన్న, జిల్లా ఎస్టీ సెల్ కాంగ్రెస్ నాయకులు మాలావత్ సంతోష్ నాయక్, శివాజీ నాయక్ ,చందర్ నాయక్, రవి నాయక్, మోజీరా నాయక్, రవి నాయక్, జీవన్ నాయక్, మోహన్ నాయక్, రూప్ సింగ్ మోహన్లాల్ ,బాలసింగ్, రాంరెడ్డి, ఆల్ ఇండియా బంజారా సేవా సంఘము సిరికొండ మండలం నుతన కమిటీ అధ్యక్షుడు బాధవత్ రూప్ సింగ్ నాయక్, ప్రధాన కార్యదర్శి మాలవత్ రవి నాయక్, ఉపాధ్యక్షులు గుగ్లోత్ బాలరాజ్ నాయక్,గణేష్ నాయక్, కార్యదర్శి పిపావత్ రమేష్ నాయక్, కోశాధికారిగా కేతావత్ బధ్య నాయక్, సిరికొండ మండల బంజార సేవా సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎరువులను పొదుపుగా వాడాలి..

**డి సి ఓ శ్రీనివాస్ రావు..**

**సూర్య- నవీపేట్:**



రైతుల అభివృద్ధికి సహకార సంఘాల బలోపేతానికి దోహదపడేవిధంగా ఎరువులను పొదుపుగా వాడాలని జిల్లా సహకార అధికారి శ్రీనివాస్ రావు అన్నారు. బుధవారం మండల కేంద్రంలో గల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నవీపేట్ నందు క్లస్టర్ సహకార సంఘ కార్యదర్శులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించగా క్లస్టర్ పరిధిలో గల నవీపేట్, నాగేపూర్, బినోల, రెంజల్, నీల, జానకంపేట్, జైతాపూర్, దూపల్లి, ఎడపల్లి వ్యవసాయ సహకార సంఘాల కార్యదర్శిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రావు మాట్లాడుతూ. రైతుల అభివృద్ధికి, సహకార సంఘాల బలోపేతానికి ఎరువులను పొదుపుగా వాడాలని సూచించారు. వ్యవసాయదారులకు ఉన్న విస్తీర్ణాన్ని బట్టి యూరియా బస్తాలను ఏకకాలంలో కాకుండా విడతల వారీగా సరఫరా చేసి పొదుపుగా వాడుకునే విధంగా చూడాలని కార్యదర్శులను ఆదేశించారు. స్టాక్ రిజిస్టర్లో తప్పనిసరిగా ఎరువుల నిలువలను నమోదు చేయాలని తెలిపారు. ఈపిఓఎస్ మిషన్ ద్వారానే ఎరువుల అమ్మకం జరపాలని అన్నారు. కరీఫ్ సీజన్ కు సరిపడా ఎరువుల నిలువలు ఉన్నాయని రైతులెవ్వరు ఆందోళన చెందకూడదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏడిఏ అలీం అహ్మద్, మండల వ్యవసాయ అధికారి నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు భరోసా పంపిణీలో రేవంత్ సర్కార్ రికార్డు

**సూర్య బీబీపేట్**

కాంగ్రెస్ ప్రభుత్వం వానాకాలం పంట పెట్టుబడి సాయం రైతు భరోసా కేవలం 9 రోజుల్లో 9 వేల కోట్లు రెట్కతుల ఖాతాల్లో జమ చేసి రికార్డు సృష్టించిందని జిల్లా కాంగ్రెస్ నాయకులు అంకన్నగారి నాగరాజ్ గౌడ్ హర్షం వ్యక్తంచేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటయ్యక ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ సర్కార్ ఆరు గ్యారంటీల్లో ఒక్కొక్కటి అమలు చేస్తూ దాంట్లో భాగంగా రైతు భరోసా పెట్టుబడి సాయం రాష్ట్ర చరిత్రలోనే సరికొత్త రికార్డు నమోదు చేసిందన్నారు గత ఏడేళ్లలో ఎప్పుడు లేని విధంగా ఇంత పెద్ద మొత్తంలో నిధులు కేటాయించి రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేయడమే నిదర్శనమన్నారు సాగులో ఉన్న ప్రతి గుంట భూమికి నిధులు జమ చేసారని ఎకరాకు రూ 6,000 చొప్పున ప్రజా ప్రభుత్వం నిధులు జమ చేసి రికార్డు సృష్టించిందని అన్నారు రైతుల సంక్షేమంలో రాజీ లేకుండా వ్యవసాయాన్ని పండుగలా చేసే ఆలోచనతో "రైతే రాజు" అనే నినాదంతో, ప్రజా ప్రభుత్వం రైతుల సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ, వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేయడానికి కృషి చేస్తోందన్నారు దేశంలో ఏక్కడ లేని విధంగా రైతులు పండించిన సన్నధాన్యం క్వింటాలుకు



500 రూపాయల బోనస్ ను అందిస్తుంది తెలంగాణ ప్రజా ప్రభుత్వమే అని కొనియాడారు. రైతుల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు రైతు భరోసా పంట పెట్టుబడి సాయం అందించిన సీఎం రేవంత్ రెడ్డికి, మంత్రి వర్గానికి, ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీకి ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు

## మాదకద్రవ్యాల నివారణకు అందరూ కృషి చేయాలి

## యువతను మాదక ద్రవ్యాల భారీ నుండి దూరం చేయడమే ప్రతి ఒక్కరి బాధ్యత

**- డీఎస్పీ సుంకరి శ్రీనివాస రావు**

**సూర్య ఎల్లారెడ్డి**

మాధకద్రవ్యల అలవాటుతో యువత భవిష్యత్ నాశనమ వుతుందని, మాదకద్రవ్యాల నివారణకు సమష్టిగా కృషి చేయాలని ఎల్లారెడ్డి డీఎస్పీ శ్రీనివాస్ రావు అన్నారు. జూన్ 25 జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో పోలీస్ అధికారులు, సిబ్బంది, ఎక్సైజ్ అధికారులు, మున్సిపల్ కమిషనర్, సిబ్బంది, విద్యాశాఖ అధికారులు, విద్యార్థులతో పట్టణ కేంద్రంలోనీ అంబేద్కర్ చౌరస్తా నుండి స్థానిక బస్టాండ్ మీదుగా అవగాహనా ర్యాలీ నిర్వహించారు. అనంతరం స్థానిక బాల గౌడ్ ఫంక్షన్ హాల్ లో విద్యార్థుల ఉద్దేశించి ఈ సందర్భం గా డీఎస్పీ సుంకరి శ్రీనివాస్ రావు, మాట్లాడుతూ



గంజాయి, ఇతర మాదకద్రవ్యాల వినియోగం వల్ల యువత భవిష్యత్ నాశనమవుతుందన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ఎంతో గొప్పవాళ్ళను చేయాలనే ఆశతో ఉంటే కొంత మంది యువత డ్రగ్స్‌కు బానిసలుగా మారుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరు మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా పోరాటం చేయాలన్నారు. డ్రగ్స్ సరఫరా చేసేవారి ఆట కట్టించడానికి పోలీస్ సిబ్బంది సిద్ధంగా ఉన్నామని తెలిపారు. కార్యక్రమం లో సిఐ రవీంద్ర నాయక్, ఎక్సైజ్ సీఐ షాకీర్, హైమధ్, ఎంఈఓ లింగాపురం రాజులు,మాట్లాడారు వారు మాట్లాడుతూ నార్కోటిక్ , గంజాయి, వంటి మత్తు పదార్థాల వల్ల చదువుకునే యువత తమ భవిష్యత్తు నాశనం చేసుకుంటున్నారు, వారిపై కేసు నమోదు చేయడం కంటే వారికి మార్గ నిర్దేశం చేయడం పోలీసుల లక్ష్యమని అని అన్నారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మహేష్, ప్రభుత్వాసుపత్రి సూపరిడెంట్ డాక్టర్ రవీంద్ర మోహన్ , వైద్య సిబ్బంది,, మూడు మండలాల ఎస్సైలు, ఎల్లారెడ్డి ఎస్ఐ బొజ్జ మహేష్, నాగిరెడ్డి పేట ఎస్ఐ మల్లారెడ్డి, లింగంపేట ఎస్సై వెంకట్రావు, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వైద్యం చేయకుండా రోగిని బయటకు పంపిన జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు

**- కలెక్టర్ సీపీ కి ఫిర్యాదు**

**సూర్య- మోపాల్,**

నిజామాబాద్ జనరల్ ప్రభుత్వ ఆసుపత్రి పర్యవేక్షణ అధికారి మారడం లేదు కొత్త సూపర్డెంన్ కొలువు దీరి మూడు మాసాలు కావస్తున్న ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా తయారైంది. రోగుల పట్ల గతంలో జరిగిన సంఘటనలే పునరావృత్తమవుతున్నాయి. ఆపద కాలంలో చికిత్స కోసం ఆసుపత్రికి వస్తే నిర్లక్షపు ధోరణి స్పష్టంగా కనిపిస్తుంది. ప్రమాదానికి గురైన ఓ మహిళ జనరల్ ఆసుపత్రి చికిత్స కోసం రాగా ఆమెను బయటకు గెంటేశారు. ఈ హృదయ విధార ఘటన జిల్లా జనరల్ అసుపత్రి లో మంగళవారం చోటు చేసుకుంది. పెర్కిట్ గ్రామానికి చెందిన బుజ్జమ్మ అనే పెషేంటును అంబులెన్సు లో 24వ తేదీన, చావు బతుకుల్లో జిల్లా ఆసుపత్రికి తీసుక వచ్చారు. పెషేంటుకు గాయం దెగ్గర పట్టి కట్టి ఆ వెంటనే ఆమెను ఆస్పత్రి ఆవరణలో గల రేకుల షెడ్డు లో ఉంచి వెళ్లారు. ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం ద్వారా పిర్యాదు చేశారు. గాయపడిన



పెషేంట్ మరుసటి రోజు బుధవారం వరకు రేకుల షెడ్ లోనే ఉందన్నారు. ఈ విషయం తెలుసుకున్న సీపీఐ మాస్ లైన్ (ప్రజాపంథా), ప్రతినిధులు పెషేంట్ దెగ్గరికి వచ్చి విషయం తెలుసుకుందామని ప్రయత్నం చేయగా పెషేంట్ మాట్లాడేస్థితిలో లేదు. పెషేంట్ తో ఎవ్వరు లేరని నిన్నటి నుంచి పెషేంటుకు, ఈగలు, దోమలు వాళుతున్న పరిస్థితిని పాత్రికేయ మిత్రులందరికీ స్వయంగా ఫోన్ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పోలీసులు ఈ విషాద కరమైన సంఘటనపై మాట్లాడకుండా అడ్డుకుంటున్నారని ఆరోపించారు. డాక్టర్ ఎవరు లేకపోతే మేము ఏమి చేయాలని ఎదురుప్రశ్న వేయడం అబద్దాలు మాట్లాడం అత్యుత్సహం చేయడం దుర్మార్గమైన చర్య అని ఆవేదన వ్యక్తం చేశారు. నిన్నటి పెషేంట్ విషయాలన్ని కూడ రికార్డును పరశీలించి డ్యూటీలో ఉన్న డాక్టర్ పైన, రేకుల షెడ్డు లో ఉంచిన సిబ్బంది పైన చర్య తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ ఘటనపై పూర్తిగా విచారణ జరిపించి అత్యుత్సహం వహించిన పోలీసుల పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నిర్లక్ష్యం వహించిన డాక్టర్, వైద్యం కోసం జిల్లా అస్పత్రికి వచ్చిన పెషేంట్ పై నిర్లక్యం చేయడమే కాకుండా, జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో ఉన్న పెషేంట్ పరిస్థితిని కవరేజ్ చేయడానికి వెళ్లిన మీడియపై కూడ ఆసుపత్రి వైద్యులు చిందులు వేయడం గమనా ర్యం. కవరేజ్ కోసం వచ్చిన పాత్రికేయులతో దురుసుగా మాట్లాడిన డాక్టర్ పైన తీసుకోవాలని డిఎంఅండ్ ఎచ్ వో కు విజ్ఞప్తి చేశారు. వైద్యం కోసం వచ్చిన బాధితులపై ఇక్కడ విధులు నిర్వహిస్తున్న పోలీసుల అత్యుత్సాహం పై పోలీస్ కమీషనరకు దృష్టికి తీసుక రావడం జరిగిందన్నారు. జిల్లా ప్రజల కోసం ఏర్పాటు చేసిన ఆసుపత్రి లో ఇలాంటి సంఘటనలు జరగడం బాధాకరమని పలువురు విమర్శిస్తున్నారు.

## మృతి చెందిన అమ్మాయికి న్యాయం చేయాలి

**సూర్య- నవీపేట్**

లారీ ఢీకొని మృతి చెందిన ఇంటర్ విద్యార్థిని తేజస్వినికి న్యాయం చేసి, మండల కేంద్రంలో స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేయాలని ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి గోవింద నాయక్ డిమాండ్ చేశారు. బుధవారం భరత విద్యార్థి ఫెడరేషన్ మండల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మండల కార్యదర్శి గోవింద నాయక్ మాట్లాడుతూ. గత 23న ఇంటర్మీడియట్ విద్యార్థిని తేజస్విని ప్రమాదంలో మరణించడం చాలా బాధాకరమని అన్నారు. ప్రమాదానికి మరో ప్రాణం బలికాకుండా ఉండేందుకు అక్రమ షెడ్లను తొలగించి, పార్కింగ్ స్థలం ఏర్పాటు చేయాలని అధికారులను కోరారు. బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే పోరాటా లను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఎస్ఎఫ్ఐ నాయకులు రాజు విశాల్ శారద తదితరులు పాల్గొన్నారు.



## ఫోన్ పే ద్వారా పెట్రోల్ బంక్ లో దుండగుడి మోసం

**సూర్య,బీర్కూర్**



బీర్కూరు మండల కేంద్రంలోని పెట్రోల్ బంకులో ద్విచక్ర వాహనంపై వచ్చి ఫోన్ పే ద్వారా మోసం చేసిన సంఘటన బీర్కూరు మండల కేంద్రంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే స్థానిక పెట్రోల్ బంకులో ఫేక్ ఫోన్ పే ద్వారా 9000 రూపాయలను బంకు వారి ఖాతాలోకి పంపించానని వారి వద్ద నగదుగా తొమ్మిది వేల రూపాయలు తీసుకొని అక్కడి నుండి ఉదాయించాడు. బంకు సిబ్బంది వారి ఖాతాలో చెక్ చేయగా డబ్బులు జమ కాలేదని మోసపోయామని తెలుసుకున్నారు. బంకులో ఉన్నటువంటి కెమెరా ద్వారా దుండగుడి చిత్రాలు రికార్డు అయ్యాయి. దుండగుడు అంతటితో ఆగకుండా వేరే పెట్రోల్ బంక్ లో సైతం ఇదేవిధంగా 17వేల రూపాయ లను ఫేక్ ఫోన్ పే ద్వారా బురిడీ కొట్టించాడని దుండగుడు ఆచూకీ తెలిస్తే తెలుపగలరని పెట్రోల్ బంకు సిబ్బంది వేడుకున్నారు.

## మాదక ద్రవ్యాల నిషేధంపై విద్యార్థులకు అవగాహన

**సూర్య, నాగిరెడ్డిపేట్**



మాదక ద్రవ్యాల నిషేధంపై స్థానిక ఎస్సై మల్లారెడ్డి ఆధ్వర్యంలో బుధవారం మండల కేంద్రంలోని తెలం గాణ ఆదర్శ పాఠశాల విద్యార్థులకు అవగాహన కల్పించి, విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మల్లారెడ్డి మాట్లాడుతూ యువత మాదక ద్రవ్యాలకు అలవాటుపడి తమ విలువైన నిండు జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు. మాదకద్రవ్యాలకు అలవాటు పడితే జీవితం సుఖవంతంగా ఉండదనన్నారు. ఎ న్నో రకాల ఆరోగ్య సమస్యలే కాక మనిషి జీవితం విచ్చిన్నమవుతుందని, ఎంతోమంది జీవితాలు రోడ్డున పడతాయని విద్యార్థు లు తమ కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ప్రిన్సిపల్ జ్యోత్స్న రాణి, ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాగట్లపల్లిలో ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం

**సూర్య- బిక్కనూర్**



మండలంలోని రాగట్లపల్లిలో బుధవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ చిత్రపటాలకు కాంగ్రెస్ రైతు విభాగపు అధ్యక్షుడు నాగన్నగారి నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు పెట్టుబడి సహాయం కింద తొమ్మిది రోజుల్లో తొమ్మిది వేల కోట్ల రూపాయలను రైతుల ఖాతాలో జమ చేసి రైతులను ఆదుకున్నాడన్నారు. ప్రజా పాలనలో రాష్ట్రంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు సాంబ రవీందర్ రెడ్డి, సీనియర్ నాయకులు ఆకిటి మల్లారెడ్డి,గుడిసె సంజీవులు,నాగి రమేష్, నాగి బాలయ్య,నావి శాంబాబు,తుడుం బాబు, నాగన్నగారి మల్లారెడ్డి, బచ్చు కుంటయ్య, మల్లయ్య,గుడిసె సంజీవులు, భీమయ్య పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

## ఎల్లారెడ్డి,ఇన్చార్జి ఆర్టీవోగా వీణ బాధ్యతల స్వీకరణ

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి,ఇన్చార్జి ఆర్డీవో గా బాధ్యతలు స్వీకరించిన వీణ. ఎల్లారెడ్డి ఆర్డీవో గా విధులు నిర్వహించిన మన్నే ప్రభాకర్ గత నెలలో పదవిరమణ పొందడం తో ప్రస్తుతం ఎల్లారెడ్డి ఆర్డీవో గా కొద్దిరోజుల పాటు కామారెడ్డి జిల్లా బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి కొద్దిరోజుల బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుతం కామారెడ్డి ఆర్డీవో గా విధులు నిర్వహిస్తున్న వీణ ను ఎల్లారెడ్డి ఆర్డీవో గా మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం బాధ్యతలు స్వీకరించిన ఆర్డీవో వీణ మాట్లాడుతూ ఎల్లారెడ్డి డివిజన్ పరిధిలోని మండలాలు ప్రజలు రైతుల సమస్యల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తానని అన్నారు.